ప్రథమం	ద్వితీయం	తృతీయం	చతుర్థం
౭౬౮	౫౭౬	౪౩౨	౩౨౪
చతుర్థభక్త	చతుర్థభక్త	చతుర్థభక్త	చతుర్థభక్త
ఫలం	ఫలం	ఫలం	ఫలం
౧౯౨	౧౪౪	౧౦౮	౮౧
శేషం	శేషం	శేషం	శేషం
౫౭౬	౪౩౨	౩౨౪	౨౪౩

శుపముపర్యాయం

)౨౪౩(౬౦
౪)౨౦౦(
౩ శేషం

ద్వితీయోదాహరణంలెక్కెం

౪/౧ ౧	౪ ౨౦	౪ ౮౦	౪ ౩౨౦	౪ ౧౨౮౦

రుజువు

ప్రథమం	ద్వితీయం	తృతీయం	చతుర్థం
౧౨౮౦	౯౬౦	౩౨౦	౫౪౦
చతుర్థభక్తం	చతుర్థభక్తం	చతుర్థభక్తం	చతుర్థభక్తం
౩౨౦	ఫలం	౧౮౦	ఫలం
	౨౪౦		౧౩౫
శేషం	శేషం	శేషం	శేషం
౯౬౦	౩౨౦	౫౪౦	౪౦౫

పంచరాశిగాణ్యయము

[illegible]

[illegible]

ఆద్యైకాధికపక్షము యం-సూ.

సాధకం గీ.

ఆదివినిమయుకూడ శేషమును గొన్న | వినిమయుని శేషహీన
మై వెలయు నెపుడు | నోజహారవిధమున తంబును యాన్య శము | దూ
పహీనంబు గాపించిను ఫూర్వ | హా త్ర పాధిరాశిరూ
పహీన | ఛేదము మను త్రో యు శేషమై వెలగునాది ‖

తొలుత స్థిరలుపచుకొను నెంటు
కటొకటిమిగతమును [illegible] బు
న నాయకు [illegible]
బు నగు నెపుఫూర్వ సూత్ర క్ర
మంబు [illegible] యు [illegible] స్థా
నంబున నొకటిగూడ [illegible] యు [illegible]
కంబు చేసైక ఛేద స్థానాంకంబుల
ఫూర్వ సూత్రో [illegible] గుణించి
యయ్యంక నిన్న రాశియం
దు ఒకటి చేహీనంబగు-నాద్య స్థాన
ఛేదమిత రాశినివ్య వకలింప రాశి
యగు.

[illegible] స్థా
[illegible]
[illegible]
[illegible]
[illegible] నా
ద్య స్థానాం [illegible] ము చేవ్య పకలించినశే
షంబాది రాశి యగు -

యిచ్చటిగిత ఉత్తరార్థము ఉ
దాహరణము.

ఉదాహరణము.

భక్తి బంపిన ఫలముల బాలకునికి | నొక్క టొకటడి శేషంబు
లొకరికొకరు | నెరుగ కుండంగ విభజింప ప్రియుడు పంచి | యిడగ
నేవురకును తుల్య నొసగ నెన్ని ‖ అట్టుల వల్వురు విభజించనం
త విని కా | యగు చని శేషమందిన నాది యెంత |

ప్రథమోదాహరణము-ఓజప్రశ్నము.

౫	౫	౫	౫	౫	౫
౧/౬	౩౦	౧౫౦	౭౫౦	౩౭౫౦	౧౮౭౫౦

వ్యేకగచ్ఛము ౪

శేషం

౧౮౭౪౬

రుజువు.

ప్రథమము	ద్వితీయము	తృతీయము	చతుర్థము
౧౮౭౪౬ − ౧	౧౪౯౯౬ − ౧	౧౧౯౯౬ − ౧	౯౫౯౬ − ౧
౧౮౭౪౬	౧౪౯౯౫	౧౧౯౯౫	౯౫౯౫
పంచభక్తఫలం.	పంచభక్తఫలం.	పంచభక్తఫలం.	పంచభక్తఫలం.
౩౭౪౯	౨౯౯౯	౨౩౯౯	౧౯౧౯
శేషం.	శేషం	శేషం	శేషం.
౧౪౯౯౬	౧౧౯౯౬	౯౪౯౬	౭౬౭౬

పంచమము.	షష్ఠము.
౭౬౭౬ − ౧	౫) ౬౧౪౦
౭౬౭౫	ఫలం
పంచభక్తఫలం. ౧౫౩౫	౧౨౨౮
శేషం ౬౧౪౦	శేషము ౦

ద్వితీయోదాహరణం-యుగ్మప్రశ్నము.

౪	౪	౪	౪	౪
౧/౩	౧౨	౪౮	౧౯౨	౭౬౮

వ్యేకగచ్ఛము ౩

శేషము.

౭౬౫

ప్రథమము-	ద్వితీయము-	తృతీయము-	చతుర్థము-
౭౬౫	౫౭౩	౪౨౯	౩౨౧
౧	౧	౧	౧
౭౬౪	౫౭౨	౪౨౮	౩౨౦
చతుర్భాగాప్తఫలం	చతుర్భాగాప్తఫలం	చతుర్భాగాప్తఫలం	చతుర్భాగాప్తఫలం
౧౯౧	౧౪౩	౧౦౭	౮౦
శేషం-	శేషం	శేషం	శేషం-
౫౭౩	౪౨౯	౩౨౧	౨౪౦

పంచమవర్గము-

౪) ౨౪౦

ఫలము

౬౦

శేషము-

౦

ప్రశ్న ౨౩

హారములు నిండ దెబ్బదిముత్యములుల్ భండాగారమునుంచి పార్థి-
వుండు వనితాత్రయంబునకు ధర్మార్థకాలాంతరోచితంబుగ నొసంగుటకు వెలికియి-
చ్చె। భండారముత్యముల్ భాగత్రయము జేసి మూడ్వంటికి నొక్కముత్యమొ-
సంగి। భాగద్వయంబుంచి భాగంబు గొనిపోయె నవలిమౌక్తికముల య్యాతివ-
లట్టె పగిది నేపండగొని పోవ భండారంబు। శేషముత్యంబులధిపతి స్త్రీలకొక్క-
సమముగానిచ్చె నెరిగింపు సతుల కెన్ని। మొదటిముత్యములెన్నియు మొత్తము

చరిత-

సవర్ణచ్ఛేదాదికసహాయము-

అన్నిమొదలనురూపశేషంబుగలుగు। స్థానస్థానస్థితచ్ఛేదసమ
తిగుణిత। రాశినేకోనచ్ఛేదంబునహీని ప్రోయి। రాశిసిద్ధించు
ద్విగుణమౌనాత్మనిలువ॥

అన్నిస్థలంబులనునొక్కొకటిమి గులురాశిసిద్ధించు నెడ నైకస్థానంబుల ఛేదమిశ్రాంకంబులుంచి యొంటొంటిగుణింపలభించురాశిని నేక హీనఛేదమువ్యవకలిత రాశిసిద్ధించు.

ఇట్లు రెండుశేషంబుండ వలయు నెడనయ్యంత్యరాశిద్విగుణింపరాశిలభించుననుట

ఉదాహరణము.

రాశియెయ్యదియేకైకరహితముగను। నాలుమారులువిభజింపనంత్యమునను। రూపశేషంబుగన్పట్టురూఢినైదు। మారులుభజియింపమనియుంచునట్లగలది.

౪ ౪ ప్రథమము.

౪ ౪ ౪ ౪ ౪

౧౬ ౬౪ ౨౫౬ ౧౦౨౪

వ్యేకచ్ఛేదము ౩

శేషము

రూపం. ౧౦౨౧

ప్రథమం.	ద్వితీయం.	తృతీయం.	చతుర్థం
౧౦౨౧	౭౬౫	౫౭౩	౪౨౯
౧	౧	౧	౧
౧౦౨౦	౭౬౪	౫౭౨	౪౨౮
చతుర్భక్తేలబ్ధం ౨౫౫	చతుర్భక్తేలబ్ధం ౧౯౧	చతుర్భక్తేలబ్ధం ౧౪౩	చతుర్భక్తేలబ్ధం ౧౦౭
శేషం	శేషం	శేషం	శేషం
౭౬౫	౫౭౩	౪౨౯	౩౨౧

పంచమపర్యాయము

౪)౩౨౧(౮౦
౩౨౦
———
౧ శేషం.

ద్వితీయము.

౫	౫	౫	౫	౫	౫
	౨౫	౧౨౫	౬౨౫	౩౧౨౫	౧౫౬౨౫

వ్యేకచ్ఛేదం
౪

శేషం
౧౫౬౨౧

ఋజువు-

ప్రథమం-	ద్వితీయం-	తృతీయం-	చతుర్థం-
౧౫౬౨౧	౧౨౪౯౬	౯౯౯౬	౭౯౯౬
౧	౧	౧	౧
౧౫౬౨౦	౧౨౪౯౫	౯౯౯౫	౭౯౯౫
౩౧౨౪	౨౪౯౯	౧౯౯౯	౧౫౯౯
౧౨౪౯౬	౯౯౯౬	౭౯౯౬	౬౩౯౬

పంచమపర్యాయము-

౬౩౯౬
౧
———
౬౩౯౫
౧౨౭౯
———
౫౧౧౬

ఆరవది

౫)౫౧౧౬(పంచభక్తఫలం
౧౦౨౩ లబ్ధం
———
౫౧౧౫
శేషం ౧

ప్రశ్నలు-౨౪

ఒకటొకకటిహీనమొనరిచి। సకియలు నాద్వారుమె సంగనష్టము సుందర। ఒకటియమిగులగనట్టుల। సకియలు దామేక్తరైన సముతులు చెపుమా॥

అథచక్రవాళశ్రేఢీఃఫలాంతరానయనేకరణసూత్రం-

సకలాశ్రేఢికచక్రవాళధనముః సాధించు చోదోత్తమ।
చయరాశిన్నొకరూపవృద్ధిగొని తత్సంయుక్తరూపంబు ప్రశ్నక

మాసాదులసంఖ్యావర్గితమునై జంబై నమూలాహతిన్ ।
ప్రకటింపన్ సకళౌద్య కాంత్య ధనమైపాటిల్లు పాటిన్

ధరన్

చక్రవాళ శ్రేఢీకలాంతరమనగా- ఆయా నెలతుద పర్యంతంబగు వడ్డికి-అసలును జేర్చి మరిమరియు వడ్డిచేర్చుచువచ్చుట-దీనికి ఇంగ్లీషుభాషలో నంకంపౌండుయింట్రెస్టు-అనివ్యవహరింపబడుచున్నది-

దీనిసాధించువిధి - తొలుతపంచరాశికవిధిని మాసనిర్ణయంబగునెడ మాసంబునకును-సంవత్సరనిర్ణయంబగునెడ సంవత్సరంబునకును - ఒకరూపంబునకుంకళాంతరంబుసాధించియాఫలంబునరూపంబు సంకలనంబొనర్చియారాశినిం బ్రశ్నోక్తమాసంబులలేక సంవత్సరంబుల -సంఖ్యాలెన్నియగునన్నిమార్లువర్గించియారాశిని ప్రశ్నోక్తమూలముచేగుణించిన వడ్డిచే గూడినమూల్యంబగుననుట-

ఉదాహరణము-

నూటికైదు మేరనొకశతాష్టకమున । మాసమనుమితములను
రలమరల । వడ్డివడ్డికూడివరలుసమూలాంత్యధనము దెలుపు
వేగఘనుడనాకు-

ప్రమాణము	ప్రమాణధనము	ప్రమాణ ఫలము	ఇచ్ఛ నెలలు	ఇచ్ఛాధనము
నెల౧	౧౦౦	౫	౧౨	౬౦౦

ఈ యుదాహరణంబునకు న్యాసము

క్రమము		అన్యోన్యము	
౧	౧	౧	౧
౧౦౦	౧	౧౦౦	౧
౫			౫

రుజువు

క్రమము		అన్యోన్యము	
౧	౧	౧	౧
౧౦౦	౬౦౦	౧౦౦	౬౦౦
౫			౫

ఇందుబహురాశివధము ౫ స్వల్పరాశివధము ౧౦౦ భక్తలబ్ధఫలము ౫/౧౦౦ హారభాజ్యంబులనైదిటి నపవర్తనము జేయ ఫలము ౧/౨౦ ఇందు మూలము సంకలనము జేయ ౨౧/౨౦ ఇదియు నెన్నటికిని మూలరాశియనిపించుకొనును పూర్వరాశి ౨౧/౨౦ మూలధనము ౬౦౦ చే గుణింప ౧౨౬౦౦/౨౦ లబ్ధము సమకళాంతరమూలము ౬౩౦ ।

ఇందుబహురాశివధము ౪౧౦౦ స్వల్పరాశివధము ౧౦౦ చే భజింపలబ్ధము కళాంతరము ౪౦ మూలధనయుక్తము ౬౪౦

ప్రథమమాసమునకు

ద్వితీయమాసమునందు

ప్రథమసాధితరాశి ౨౧/౨౦ వర్గము ౪౪౧/౪౦౦ మూలముచే ౬౦౦ గుణింప ౨౬౪౬౦౦/౪౦౦ ఛేదముచే నపవర్తనము జేయలబ్ధసమకళాంతరమూలము ౬౬౨

న్యాసము

ప్రమాణము		ఇచ్ఛాపక్షము	
౧	౧	౧	౧
౧౦౦	౬౪	౧౦౦	౬౪౦
౫			౪

ఇచ్ఛాబహురాశివధము ౪౨౦౦ స్వల్పరాశివధము చే భజింప లబ్ధము కళాంతరము ౪౨ మూలధనయుక్తము ౬౪౦ ద్వితీయమాసాంతధనము ౬౬౨

తృతీయమాసమునకు-

సమూలకళాంతరము

క్రమసాధితము

౨౧ఘునమునకు ౯౨౬౧దీని మూలధన
౩౦ ౬౮౦౦

ము చేరా౦ గుణించి ౬౦౦ చేనప

వర్తనము జేయలబ్ధము సమకళాం

తరము ౯౨౬ ౧/౧౮

రుజువు

క్రమన్యాసము		అన్యోన్య పత్రం	
౧	౧	౧	౧
౧౦౦	౫౬౨ ౧౦౦		౬౬౨
౫			౫

ఇంతుబహుల రాశివధము ౧౦ చేనప

వర్తనము జేయ ౪౪౧/౧౦ చే భక్తల

బ్ధం ౪౪౧/౧౮ మూలధనం౬౬౨

అదాగంతృతీయమాసాంతేను ౨౬ ౧/౧౮

నాలవమాసంబున

పూర్వోక్తరీత్యాసకళాంతరమూ

లము ౨౧చతుర్ఘాతము
౩౮

౧౯౪౪౬౧మూలము చేరా౦ గుణిం
౧౬౮౮౮౮

చి౬౦౦ చేనపవర్తనము జేయలబ్ధ

ము సమకళాంతరము ౯౭౨౬౧
౨౮౮

రుజువు

క్రమన్యాసః		ఫల చేదాంబులన్యస్త పత్రము	
౧	౧	౧	౧
౧౦౦	౬౨౬౧/౧౦	౧౦౦/౧౨	౯౨౬౧
౪			౫

ఇందు హారభాజ్యంబుల నలువదిచేత
నపవర్తనము జేయ బహురాశిః ౨౬౧
స్వల్పరాశి ౨౦౦ లబ్ధకళాంతరము
౪౬ ౬౧ మూలధనంః ౨౬
౨౦౦

౧ యోగముః ౭౨ ౮౧/౨౦౦
౧౦

అయిదవ నెలకు

పూర్వోదాహృతసకళాంతర

రూపము ౨౧/౨౦ పంచమఘాతము

౪౦౮౪౧౦౧ మూలధనము ౮౦౦
౩౨౦౦౦౦౦

చే గుణించి

౮౦౦ చేనపవర్తనము జేయ లబ్ధం

సకళాంతరములు

౧౦౨౧ ౦౧౧/౪౦౦౦

(ఋజుఫ)

క్రమన్యాసము ఫలభేదంబుల
నోన్యన్యభాగానయనము

౧	౧	౧	
౧౦౦	౧౯౪౪౮౧/౨౦	౧౦/౨౦౦	౧౯౦౦౦౧
౫			౫

ఇందు హారభాజ్యంబుల ౫ చేనప
వర్తించి బహురాశివధము
౧౯౪౪౮౧ స్వల్పరాశివధము
౪౦౦౦ లబ్ధకళాంతరము ౪౮

౨౪౮౧/౪౦౦౦ అన్యోన్యంః ౭౨ ౮౧/౨౦౦

నిష్పన్నసమూలధనము ౧౦౨౧
౦౧౧/౪౦౦౦

ఆరవ నెల.

పూర్వోదాహృతసకళాంతరరూపము $\frac{౨౧}{౨౦}$ షష్ఠ్యాంశం $\frac{౮౫౭౬౬౧౨౧}{౬౪౦౦౦౦౦౦౦}$

దీనిని మూలధనము చే ౮౦౦ గుణించి ౮౦౦ చే నపవర్తనము జేసి ఆగవమాససకళాంతరమూలము.

౧౦౭౨ $\frac{౬౧౨౧}{౮౦౦౦౦}$

ఋజువు.

క్రమన్యాసము. ఫలచ్ఛేదాన్యపక్షః

౧	౧	౧	౧
౦౦౮	౮౦౮౪౫౦౪ ౦౦౦౪	౦౦౮ ౦౦౪	౮౦౮౪౫౦౪
౫			౫

యిందును హారభాజ్యంబులను ౫ చే నపవర్తనము జేసి బహురాశివధము ౪౦౮౪౧౦౧ స్వల్పరాశివధము ౮౦౦౦౦ లబ్ధంకళాంతరము ౫౧ $\frac{౪౧౦౧}{౮౦౦౦౦}$ మూలంధనం ౧౦౨౧ $\frac{౧౦౧}{౬౦౦౦}$ ఖ ౧౦౭౨ $\frac{౬౧౨౧}{౮౦౦౦౦}$

ఏడవ నెల.

౬ పూర్వోదాహృతసకళాంతరధనము $\frac{౨౧}{౨౦}$ సప్తమఘాతము $\frac{౧౮౦౧౦౮౫౪౧}{౧౨౮౦౦౦౦౦౦౦}$ మూలము ౮౦౦ చే గుణించి ౮౦౦ చే నప

క్రమన్యాసము. ఫలచ్ఛేదాన్యపక్షః

౧	౧	౧	౧
౦౦౮	౮౧౮౬౨౯౫ ౦౦౦౦౦౫	౦౦౦౦౫ ౦౦౦	౮౧౮౬౨౯౫
౫			౫

ఇందునుహారభాజ్యంబులన
యుకుచె నపవర్తనము చేశిబహు
రాశివధము - ౫౪౭౬౬౧౨౧ స్వ
ల్పరాశివధము - ౧౬౦౦౦౦౦ - లబ్ధ -
కళాంతరం - ౪౩౯౬౬౧౨౧ / ౧౬౦౦౦౦౦ పూర్వ
ధనం - ౧౦౨౧ ౬౧౨౧ / ౮౦౦౦౦ - లబ్ధసరా
శికం - ౧౧౨౪ - ౧౫౫౪౮౧ / ౧౬౦౦౦౦౦

వర్తనము చేసిలబ్ధాంసమకళాంతర
మూలం - ౧౧౨౪ ౧౫౫౪౮౧ / ౧౬౦౦౦౦౦

మూడోనెల - రుజువు

పూర్వోక్తక్రమంబున బహురా
శివధకము - ౧౫౦౧౧౫౫౪౮౧
స్వల్పరాశివధము - ౩౨౦౦౦౦౦౦ ల
బ్ధకళాంతరం -
౫౬౯ ౦౫౫౪౮౧ / ౩౨౦౦౦౦౦ పూర్వధనం -
౧౧౨౪ - ౧౫౫౪౮౧ / ౧౬౦౦౦౦౦ యోగం ఆల్పమేవ

పూర్వోక్తరాశ్యనుసారకళాంత
రరూపకం ౨౧ / ౨౦ అష్టగుణఘాతము
౩౭౫౨౨౫౪౯౩౬౧ / ౨౪... మూలధ
నము ౫౦౦ చేత గుణించి ౨౫౦౦౦ చేత
అపవర్తనము చేశినసకళాంతర
మూలం - ౧౧౫౧ ౩౫౪౯౩౬౧ / ౨౦౦౦౦౦౦

తొమ్మిదోనెల రుజువు

పూర్వోక్తక్రమంబున బహురాశివధ
ము - ౩౭౫౨౨౫౪౯౩౬౧ స్వల్ప
రాశివధము - ౬౪౦౦౦౦౦౦౦ లబ్ధక
ళాంతరము ౬౦ - ౨౨౨౫౪౯౩౬౧ / ౬౪౦౦౦౦౦౦౦

పూర్వానీతసకళాంతరరూపసకపు
ఘాతితము ౭౯౩౨౫౧౦౮౬౪౮౧ / ౪౧౨౨౦౦౦౦౦౦౦
లబ్ధసకళాంతరమూలం - ౧౨౮౧
౮౨౮౬౪౫౧ / ౬౪౦౦౦౦౦౦౦

౯వ నెల

పూర్వోక్తదాహృతసకలాంతరదశమఘాతితం.

౧౬౬౭౯౫౫౦౯౭౫౨౧ దీనిని-
౧౦౨౪౦౦౦౦౦౦౦౦౦౦

అసలు ౫౦౦చేత గుణించి ౫౦౦చే

తఅపవర్తనము చేసిలబ్ధసకలాంత

తము-౧౩౦౩- ౧౪౫ ౯౭౫౨౧
౧౨౫౦౦౦౦౦౦౦౦

పూర్వక్రమంబునబహురాశిధ

ము-౭౯ ౪౨౫౦౪ ౬౫౫౧౯ స్వల

రాశిధము-౧౨౫౦౦౦౦౦౦౦ లబ్ధ

కళాంతరము-

౬౨- ౬౫౦ ౪౬౫౫౧ పూర్వలబ్ధ
౧౨౫౦౦౦౦౦౦౦

౧౨౪౧ ౪౪౬౫౧
౬౪౦౦౦౦౦౦

పదకొండో నెల యోగఫలము

పూర్వోదాహృతసకలాంతరలమూామునకేకాదశఘాతము-

౩౫౧౨౭౭౫౦౫౪౨౨౧ అస
౨౦౪౮౦౦౦౦౦౦౦౦౦౦౦

లు ౫౦౦ అపవర్తనాంకం ౫౦౦

లబ్ధసకలాంతరరాశిధనం ౧౩౬౫

౧౩౫౦౫౪౨౨౧
౨౫౬౦౦౦౦౦౦౦

పూర్వక్రమంబుననైదిటపవర్తనబహురాశిధము-

౧౬౬౭౯౫౫౯౭౫౨౧ స్వల్ప

రాశిధము-౨౫౬౦౦౦౦౦౦౦౦

లబ్ధకళాంతరము

౬౫ ౩౯౫౫౯౭౫౨౧
౨౫౬౦౦౦౦౦౦౦౦

పన్నెండవ నెల

పూర్వోదాహృతసకలాంతరమూలము ద్వాదశస్పూరితము -

౭౩౫౫౫౨౭౫౧౧౩౫౬౬౪౧
౪౦౯౬౦౦౦౦౦౦౦౦౦౦౦౦ అసలు ౫౦౦

అపవర్తనాంకము(౫౦౦)లబ్ధం

౧౪౩౬-౩౫౦౭౫౧౧౩౫౬౬౪౧
౫౧౨౦౦౦౦౦౦౦౦౦

పూర్వక్రమాపవర్తనసకళాంతరాశి

లబ్ధ ౩౫౦౨౭౭౫౦౫౪౨౨౧

స్వల్పరాశి ౫౧౨౦౦౦౦౦౦౦౦౦

కళాంతరం

౬౫ ౨౧౧౭౫౫౫౪౨౧
౫౧౨౦౦౦౦౦౦౦౦౦

పదమూడవనెల

పూర్వోక్తసకలాంతరరూప

౨౧ త్రయోదశఘాతం
౨౦

౧౫౪౪౭౨౩౭౭౭౩౯౧౧౯౪౬౧
౮౧౯౨౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦ అసలు
౮౦౦

అపవర్తనాంకం (౮౦౦) లబ్ధంస
కలాంతరమూలం ౧౫౦౮
౫౩౧౭౭౭౩౯౧౧౯౪౬౧
౧౦౨౪౦౦౦౦౦౦౦౦౦౦౦౦

పూర్వక్రమసకలాంతర బహురాశి
వధం
౭౩౫౫౮౨౭౫౧౧౩౮౬౬౪౧ స్వ
ల్పరాశివధ
౧౦౨౪౦౦౦౦౦౦౦౦౦౦౦౦

లబ్ధకలాంతరం
౭౧౮౪౪౭౨౭౫౧౧౩౮౬౬౪౧
౧౦౨౪౦౦౦౦౦౦౦౦౦౦౦౦

పద్నాలుగోనెల

పూర్వోక్తదాహృతసకలాంతరరూపం

౨౧ చతుర్దశఘాతం
౨౦

౩౨౪౩౯౧౯౯౩౨౫౨౧౫౦*
*౮౬౮౧
౧౬౩౮౪౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦

అసలు ౮౦౦ గుణించగా వచ్చే

అపవర్తనం లబ్ధ
౧౫౮౩
౧౯౩౫౯౩౨౫౨౧౫౦౮౬౮౧
౨౦౪౮౦౦౦౦౦౦౦౦౦౦౦౦

క్రమన్యాసం ఫలచ్ఛేదాన్యపక్షము

౨ ౦	౧౫౪౪౭౨౩౭౭౭౩౯౧౧౯౪ ౬౧
	౧౦౨౪౦౦౦౦౦౦౦౦౦౦౦౦
౪	

స్వల్పరాశివధం
౨౦౪౮౦౦౦౦౦౦౦౦౦౦౦౦
బహురాశివధం
౧౫౪౪౭౨౩౭౭౭౩౯౧౧౯౪౬
లబ్ధకలాంతరం ౧

ప్రశ్నలు ౨౪ సముజ్ఞ

౭౫ ౮౭౨౩౯౭౭౭౩౯౧౧౯౪౬౧
౨౦౪౮౦౦౦౦౦౦౦౦౦౦౦౦

నెలకునూటికొకటినిపూర్వపద్ధక । నెలనెలకునుజేర్చిన విధి నెలలను । ఖ
ఖరసంబులకునుకడనే, తపడ్డిగూడినట్టియసలుకొప్పు జెప్పుమా । శ్రీ ౧ ౦ శ
... పదినూరు సకలకునుకలధియసంగుకట్టడైన । పంచమాసముల

శుభాంగి వేబల్కు ...పంచశతకమునకుబడయు సకళ॥ దళము వృద్ధిగాగ దా
గొన్న ధనమున। మాసకళకు కళయుమరియొసంగ। బాసజేసినటబచ్చు మా
పాట్లకమున సహస్రమునకునిచు నెంత॥ ... ...*

ప్ర-౧-౧౦౦-౧ నె ౯ అ౫౦౦ ద్వి-౧-౧౦౦కి-౧/౩ నె ౫ రూ ౫౦౦

తృ నెం౧కి-౧౦౦కి-౧/౨ నెల రూ ౧౦౦౦

గుణోత్తరకరణసూత్రం

విషమే గచ్ఛే వ్యేకే గుణకః స్థాప్యస్సమేఽర్ధితే వర్గః। గచ్ఛ
క్షయాంతమంత్యాద్వ్యస్తం గుణవర్గజం ఫలంయత్తత్। వ్యే
కం వ్యేకగుణోద్ధృతమాదిగుణో స్యాద్గుణోత్తరే గణితం॥

గుణవృద్ధివిధియందు గుణము వర్గంబని చిహ్నాలనొనరించి చెలగనందు। విష
మగచ్ఛంబైన వ్యేకంబు గుణమునుయుక్మగచ్ఛంబైననొగి దళంబు। వర్గం
బునను గాగ వరుసగచ్ఛాంతంబు గుణవర్గములనిడి గురుతుగాగ। వ్యస్తం
బుగా గుణవర్గఫలంబది హీనరూపము గుణహీనరూప। మునభజింపంగబడి
యాదిముఖముతోడ। గుణితమగుచును నెగడును గణితమగుచు। సంఖ్యమర
దుగుణంబులనలవడంగ। నుంచవలయును స్వేష్టంబులొప్పుగాగ॥

విషమేతి-విషమే గచ్ఛే వ్యేకే సతి-గుణకః స్థాప్యః। సమే గచ్ఛే అర్ధితే సతి వర్గః స్థాప్యః। గచ్ఛక్షయ పర్యంతం ఏవంవిధే కృతే। తతోఽన్త్యాద్వ్యస్తం పరిగణం గుణవర్గజంఫలం యథాగుణవర్గాః స్థాపితాస్తథా తద్గుణవర్గాభ్యాం జాతం యత్ఫలం తద్వ్యేకం ఏకహీనం। వ్యేకగుణోద్ధృతం ఏకహీనగుణకేన భ

గచ్ఛ బేశియగునెడ ఒకటిదోశిగుణస్థానంబునను- గచ్ఛయుక్మంబగునెడ అర్ధించి వర్గంబునను- గచ్ఛక్షయము వినంతను నిండపటిగుణస్థానంబు గుణసంఖ్యనుంచి విలోమక్రమంబున గుణస్థానంబున గుణకంబును వర్గస్థానంబున వర్గంబును జేయుచు రానంత్యంబున నే ప్రాప్తమగు రాశియందొకటి త్రోశి

క్తం ఆదిగుణం। ఆదిధనేన గుణితం స
త్ గుణోత్తరే - గుణనచయే- గణి
తం సర్వధనం భవతి॥

యారాశిని రూపహీనంబగు గుణ
ముచే భాగించియాఫలము నాదిచే
గుణింపగుణోత్తరఫలంబగుననుట.

ఉదాహరణం

పూర్వం వరాటకయుగం యేన ద్విగుణోత్తరం ప్రతిజ్ఞాతః। ప్ర


త్యహమర్థిజనాయ సమాసేన మాసే కతి దదాతి॥

ఆదిని వరాటయుగ్మంబునర్థికొసగి। ద్విగుణచయమున దివసంబు తెనువతో
డ। నొసగ శపథంబు జేసిన నొసర నెన్ని। విపణముల నిచ్చు నెలలోన నేపరి
రింపు॥

యేన దాత్రా ప్రథమదినే ద్విగుణో
త్తరం వరాటకద్వయం ప్రత్యహం
ప్రతిజ్ఞాతం దత్తం స దాతా మాసే
యాచకజనాయ కతి నిష్కాన్ దద
దాతి తద్వదేత్యర్థః।

ఈ యుదాహరణంబున మొదలిది
నము రెండవ్వలిచ్చి ప్రతిదినము రెట్టిం
పుగనిత్తునని ప్రతిజ్ఞ జేసిన దాత ఒక
నెలకు నెన్ని విపణంబులిచ్చునని
ప్రశ్నము

న్యాసః ఆది-౨ ఉత్త
రో ద్విగుణః గచ్ఛః
౩౦ యథా సమే చ
ఛ్చే ౩౦ అర్ధితే ౧౫
వర్గః విషమః ౧౫
వ్యేకః ౧౪ గుణః అ
ర్ధితః ౭ వర్గః వ్యేకః
౬ గుణః అర్ధితః ౩
వర్గః వ్యేకః ౨ గుణః
అర్ధితః వర్గః వ్యే
కః ౦ గుణకస్థానే
ద్వే అగుణకః అత్ర వ్యే



గుణం వరాటకరాశి
౨ ౨౧౪౭౪౮౩౬౪౬
వర్గః ౦ ౭౮౭
౪ దీనిని విపణ
౨ రాటకములగు
౨౦౪౮౦ చే
గుణితం భాగించినల
బ్దివిపణ
౧౦౪౮౫౭౬

గణాః౪అయందిగుణః౮పత్ద్వగణాః
౬౪అయుంద్విగుణః ౧౨౮ పత్ద్వ
గణః ౧౬౩౮౪ అయంద్విగుణః
౩౨౭౬౮ పత్ద్వ గోణయం
౧౦౭౩౭౪౧౮౨౪ఫలమిదం వ్యేకం
౧౦౭౩౭౪౧౮౨౩ వ్యేకగుణేన
౧ఉద్ధృతంత దేవ౧౦౭౩౭౪౧౮
౨౩ఆనా౨గుణితం ౨౧౪౭౪౮
*౩౬౪౬పతావంతో వరాటకా
మాసైద్రమ్మాః పతేవరాటకాః౬ఖిః
౨౦౪౮ంభక్తాఃలబ్ధనిష్కాః ౧౦*
౪౮౫౭ శేషం౧౨౭౬ షోడశగు
ణం౧౯౬౪౫౭౬పునః ౨౦౪౮ంభ
క్తంలబ్ధద్రమ్మాః౯ శేషం౧౨౫౬
షోడశగుణా౧౯౬౧౬పునః పభిః
౨౦౪౮ంభక్తంలబ్ధాపణాః౯శిష్టం
౧౧౭౭౬పణగుణం ౪౭౧౦౪
పునరేభిః౨౧౪౮ంభక్తంఫలం కాకి
ణ్యోశిష్టం౬౧౪౪ వింశతిగుణం
౧౨౨౮౮౦పునః ౨౦౪౮ంభక్తం
లబ్ధంవరాటకాః౬ పతావంతోని
ష్కాః౧౦౪౮౫౭౬ ద్రమ్మాః౯ప
ణాః౯ కాకిణ్యో౨ వరాటకాః౬

వర్గితం	శేషంవరాటకం
౬౪	౧౨౭౬
౨	
గుణితం	దీని ద్రమ్మవరాటక
౧౨౮	లగు౧౭౧౦చే భాగిం
వర్గితం	పలబ్ధద్రమ్మములు
౧౬౩౮౪	౯
౨	శేషము
గుణితం	౭౬౬
౩౨౭౬౮	దీనిపణవరాటకల
వర్గితం	గుణం చే భాగి వ లబ్ధము ౯
౧౦౭౩౭౪౧౮౨౪ శేషం	
వ్యేకం	౬౪
౧౦౭౩౭౪౧	దీని కాకిణీ వ
౮౨౩గుణం౨ వ్యే	రాటక గు
కగుణం	౨౦ చేభా
౧	గింపలబ్ధము
దీనిచే భాగించినరాశి	కాకిణులు
౧౦౭౩౭౪౧౮౨౩	౨
౨౪౨	శే వరా
గుణితరాశి	
౨౧౪౭౪౮౩౬౪౬	

ఉదాహరణం:

ఆదిర్ద్వయం సఖే వృద్ధిః ప్రత్యహం త్రిగుణోత్తరా। గచ్ఛస్సప్త
దినం యత్ర గణితం తత్ర కిం వద

ఆది రెండు వృద్ధియు గుణిగె రెట్టులు। ప్రతిదినంబు గచ్ఛ బరగ నేడు। గాన నందు
నెంత గణితంబగును వేగ। గణకవర్య బలుకు మగండ వేని



ఆదిరితి - హే సఖే యత్ర ద్వావేవ
ద్వయం ఆదిధనం ప్రత్యహం త్రిగు
ణోత్తరా వృద్ధిః సప్తదినం గచ్ఛః తత్ర
గణితం సర్వధనం కిం తద్వద

న్యాసః

ఆదిః ౨ ఉత్తరః త్రిగుణః గచ్ఛః ౭

యథా గచ్ఛః ౭ విషమత్వాత్ వ్యే
కః ౬ గుణః సమః ౬ అర్ధితః ౩ వ
గః వ్యేకః ౨ గుణః. అర్ధితః ౧ వ
గః వ్యేకః ౦ గుణః - గుణః ౩ వగః ౯
పతత్రిగుణః ౨౭ తద్వగః ౭౨౯
అయం త్రిగుణః ౨౧౮౭ ఇదంఫలం
వ్యేకం ౨౧౮౬ వ్యేకగుణేన ౨ భక్తం
౧౦౯౩ ఆదినా ౨ గుణితం పతదేవస

ఈ యుదాహరణమునందు ఆది ౨
ప్రతిదిన వృద్ధి త్రిగుణంబగు గచ్ఛ ౭ ను
బలుకుటవలనను - పూర్వోదాహ
రణంబున గుణము ౨ అగుటవలన వ్యే
క గుణంబు చేత భాగించు నెడ భేద
ము దెలియకుండుటవలన నిప్పుడు
త్రిగుణవృద్ధి యుదాహరింపబడెన
దియు - పూర్వోదాహరణంబున గ
చ్ఛ సమంబగుట దీని విషమంబుగ
నుండునటుల బలుకంబడియెనని భేద
ము విచారించవలెను

గుణ్యం
౩ ౨౧౮౭ ౯
౧ ౬
వర్గం వ్యాసగుణం ౧౮
౯ ౫౪
౩ ౨౧౮౬ ౧౬౨
గుణితం ఫలం
౭౭ ౧౦౯౩ ౭౮౬
వర్గితం ౨౮౬ ౧౦౫౮

[illegible]

[illegible] గుణనయాంబు[illegible]

[illegible] | యోజ

[illegible]

[illegible]

అంకశేషాః

గుణ్యం [illegible]
౫ వర్గితం
వర్గితం
[illegible]
గుణితం
[illegible]

వర్గితం
[illegible]

గుణితం వ్యాసగుణాభ్యాస [illegible]
[illegible]

ఆదిగుణరాశి
[illegible]
[illegible]

[illegible]
దీని [illegible] లకు
[illegible] ంచి లబ్ధ
యోజ [illegible]
శేషాంగుళాలు
[illegible]
[illegible]
[illegible] ంచినల
[illegible]
శేషాంగుళాలు
[illegible]
దీని [illegible]
భాగ [illegible] ములు [illegible]

శేషాంగుళాలు౯

అక్షచ్ఛందోజాతౌ సమవృత్తాది
సంఖ్యాజ్ఞానార్థమాహ-
తత్రాదౌ సమార్ధసమ
విషమవృత్తానాం స్వరూపం నిరూ
పయతి త్రిభిః-

అఙ్ఘ్రయో యస్య చత్వారస్తుల్యలక్షణలక్షితాః। తచ్ఛన్దః
శాస్త్రతత్త్వజ్ఞాస్సమవృత్తం ప్రచక్షతే॥ ప్రథమాంఘ్రిసమో
యస్య తృతీయశ్చరణో భవేత్। ద్వితీయస్తుర్యవద్వృత్తం తదర్ధ
సమముచ్యతే॥ యస్య పాదచతుష్కేపి లక్ష్మ భిన్నం పరస్ప
రం। తదాహుర్విషమం వృత్తం ఛన్దశ్శాస్త్రవిశారదాః॥ ౩

అప్పకవీయమునందు-

జగతిసమవృత్తమెన్న నాఘ గమునసం। సంభవగ నొండె నన్ని గణగముల
ఘనగు। సగసగ బువిహో ద్వానగొడువ నాక। త్రాసములు పరోకుంబులు వ
రిథవి స్మలక్షణములు సమములయ్యె సర్ధసమ। సమములందు నాల్గుచరణ
ములను। విషమపదములొక్క పలుగుల గుణము। నను పదంబు లొక్క సరిగణ
ములు॥ చరణములును వర్ణసంఖ్యను గల్గి। నాల్గు పాదములగణములు నాల్గు
విధములై చెలంగువృత్తములు విషమవృత్తంబనంగ వెలయుచుండు॥

సూత్రం

పాదాక్షరమితిగచ్ఛే గుణవర్గఫలం చయేఽద్విగుణే। సమవృత్తానాం
సంఖ్యా తద్వర్గో వర్గవర్గశ్చ। స్వస్వపదోనౌ స్యాతామర్ధసమానాం
చ విషమాణామ్

పదమగువృత్తజాతులను పాదమునందగు వర్ణసంఖ్యదా। నదిచయయుగ్మ
తగ బరగియాగుణవర్ణఫలంబు సంఖ్యయౌ। నదిసమవృత్తములకు ద్వితీయ
నాకృతియౌ స్వరూపస్వకీయమౌ పదముల బాసియర్ధసమముఖ్యాసితములౌ విష
మాంఘ్రులన్నగుణ॥

పాదే ॥ గచ్ఛే పాదాక్షరమితే సతి
చయే ద్విగుణే సతి పూర్వవత్ విష
మే గచ్ఛస్యైకత్యాగాద్ ద్విగుణవ
ర్గఫలం సమవృత్తానాం సంఖ్యా భ
వతి. అయమర్థః గాయత్ర్యాది
ఛందసాం సంఖ్యా ఉక్తా ఆదిషా
డాః । తత్ర షడ్వర్ణో గచ్ఛః ॥ గా
యత్ర్యాః చయస్తు ద్విగుణః । తతః పూ
ర్వవదానీతం గుణవర్గఫలం సమ
వృత్తానాం సంఖ్యా స్యాత్

తద్వర్గః సమవృత్తసంఖ్యా
వర్గః వర్గవర్గః సమవృత్తసం
ఖ్యావర్గస్యాపి యో వర్గః తౌ స్వ
స్వపదోనౌ స్వస్వమూలసంఖ్యా
రహితౌ అర్ధసమానాం విషమా
ణాం చ వృత్తానాం సంఖ్యే స్యా
తాం । సమవృత్తసంఖ్యావర్గః
సమవృత్తసంఖ్యాహీనః అర్ధస
మవృత్తసంఖ్యా । అథ సమవృత్త
సంఖ్యావర్గవర్గః సమవృత్తసం
ఖ్యావర్గహీనః విషమవృత్తసంఖ్యే
త్యర్థః

వృత్తజాతులయందు ఒక పాదము
నెన్ని వర్ణంబులుండునది గచ్ఛయ
గు గాన దాని గచ్ఛ జేసికొని పూ
ర్వోక్త క్రమంబున ద్విగుణచయం
బుగా నేర్పడు సంఖ్యయు సమవృత్త
సంఖ్యయగు - అనగా పూర్వసూ
త్రోక్తంబగు వట్లు సంఖ్యయందొ
కటి త్రోయుటయు నేకహీనగ
చ్ఛచే భాగించుటయు నాదిచే గుణిం
చుటయు నను విశేష విధులిందు ప
యోగింపవనుట.

సమవృత్తసంఖ్య వర్గించియం
దు మూలము వ్యవకలించిన శేషము
అర్ధసమవృత్తసంఖ్యయగు
ఆ వర్గమును మారల వర్గించియా
మూలము త్రోచిన శేషము విషమ
వృత్తసంఖ్యయగు

ఉదాహరణం

సమానామర్ధతుల్యానాం విషమాణాం పృథక్ పృథక్ । వృ
త్తానాం వద మే సంఖ్యామనుష్టుభి ఛందసి ద్రుతం ॥

సమతగలుగునట్టిసంఖ్యయునర్ధంబుసమముగాగనుండుసంఖ్యగలుగు। జా
నివిషమముగుచుదనరువృత్తంబులసంఖ్యదెలుపనుష్టుప్ఛందమందు॥

సమానామితి- అనుష్టుప్ఛందసి సమానాం అర్ధసమానాం విషమాణాంచ వృత్తానాం సంఖ్యాం పృథక్పృథక్ క్రమతం మెవద

ఈయుదాహరణంబున ననుష్టుప్ఛందంబున గల సమవృత్తసంఖ్యయు - అర్ధసమవృత్తసంఖ్యయు - విషమవృత్తసంఖ్యయు వేర్వేర దెలుపుమనుప్రశ్నప్రక్రియము

న్యాసః

ఉత్తరః ౨ గచ్ఛః ౮ యథాగచ్ఛః ౮ అర్ధితః ౪ తదర్ధం ౨ తదర్ధం ౧ వ్యేకం ౦ గుణః



౨ తద్వర్గః ౪ తద్వర్గః ౧౬ తద్వర్గః ౨౫౬ ఇత్యనుష్టుప్ జాతౌ సమవృత్తసంఖ్యా

ఏతద్వర్గః ౬౫౫౩౬ అయం సమవృత్తసంఖ్యయా ౨౫౬ హీనః ౬౫౨౮౦ ఇయమనుష్టుభి అర్ధసమవృత్తసంఖ్యా

సమవృత్తసంఖ్యావర్గస్య ౬౫౫౩౬ వర్గః అయం ౪౨౯౪౯౬౭౨౯౬ అయం స్వపదేన అర్ధసమవృత్తరూపసంఖ్యయా ౬౫౫౩౬ ఊనః ౪౨౯౪౯౦౧౭౬౦ ఇయమనుష్టుభి విషమవృత్తసంఖ్యా

ఏవమన్యేష్వపిఛందస్సు ఉక్తాద్యుత్కృతిపర్యంతేషు సమార్ధసమవిషమవృత్తసంఖ్యా బోధ్యా ఏతే ప్రస్తారాదిగురుభేదాస్తు పూర్వం మహోత్పలశార్ఙ్గధరోక్త్యా అంకాశ్చ జ్ఞేయాః॥

సమవృత్తములు	అర్ధసమవృత్తములు
౨	౨౫౬
వర్గం	వర్గము
౪	౬౫౫౩౬
వర్గం	౨౫౬
౧౬	౬౫౨౮౦
వర్గం	
౨౫౬	

విషమవృత్తములు

౬౫౫౩౬

వర్గం

౪౨౯౪౯౬౭౨౯౬

౬౫౫౩౬

శేషము

౪౨౯౪౯౦౧౭౬౦

ప్రశ్నలు

సమములనదగు సమంబులు। సుమతీ విసమములు బలుతుసొంపగు శ్రేఢీ। వి
షమలగు ప్రవిభగలిగిన। క్రమముగను ష్టిక్ప్రతిష్ట గాయత్ర్యుష్టిక్॥

ప్రథమము-ఉష్టిక్ ౭ ద్విప్రతిష్ట రన్య గాయత్రీ ౬ చ అపి-౧౬

శ్రేఢీ ప్రశ్నో త్తరము-

సంకలితో త్తరము-౧-

భూతశరములు రుతుతరణములుగ జాశర। మునిపుదివ్యలుగ సశర్వ
ములు ఖగుణ। ములిపు రదము ల్దేమ గామ లిభస్వగు। విష్యుణి ౦౯ ౦౫
శరములదగు కరరవులు॥ ౫౫-౬౬-౭౮-౧౦౫-౧౩౬-౩౦౦-౩౨౫-౩౫౧
౩౭౮-౫౬౧-౧౨౨౫-

సంకలితైక్యో త్తరము-

ఖమనుచంద్రులువ్యోమాబ్ధి కాండధరులు జలగజాంకేషులంగాగ్ని
జలగజములు। దిభుజాష్టలు ఖనవాద్రి తిష్ఠశరజ। లఘులుఖశ రేంమగుణగిరు
తైక్యవరుస॥ ౧౧౭౦ ౧౫౮౦-౫౯౦ ౮-౮౭౩౬-౧౬-౨౧౫ -౭౫౭౬౦
౭౩౧౫౦

సమవిషమగచ్ఛో త్తరము-౩

విషమో త్తరము-

శరకరనందేంములు సుకర త్త్వములు ప। శశిఖ జినులు నవరాబ్ధి
చంద్రులంక। భాస్కరములు నగాంక ఖర్జులమితము। లబ్ధమనోజాంక సంయు
తులబ్జనయన॥ -౧౫౯ భులు మకరభముల్ ౬ సుఖబాణ। సఘు-సేషుది
శలుఖగాజయుగము। లంబరేష్ట జముల రాబ్ధ్యగ్నుల కి। ములు నమాంక
యుతుల్ క్రమముప్పగాంచు॥

ఓజాంక సంకలనరాసులు-ప్ర-౧౯౬-ద్వి-౨౫౬-తృ ౨౮౦౧-చ౧౮౮-
పం ౨౭౧౯-షరు౯౬-యుగ్మాంకయుతి-ప్ర౧౫౬- ౨౭౨ప్ర ౬౫౦
ష౧౦౫౬-షం ౮౧౬౦-ష ౨౦౫౦-స ౬౬౮౨

కృతిరోగోత్తరము-౪.

ఖాశ్వవస్వ క్షులిషు నేత్ర శాంఢశరములంగనందేంద్రులనుఖవే ఙాబ్ధిగుద్రులంబ రాగ్న్యంగతర్కములంబరాబ్ధిగవ్రులత త్వాబ్ధిఖాబ్ధులు రహింకృతియుతిః॥ ప్ర-౯౭౭౦- ద్వి ౪౫౨౫-తృ ౧౪౯౬- చ ౧౧౪౪౦ పం-౬౯౩౦ -ష ౧౨౪౦-స ౪౦౪౨౭

ఘనరోగోత్తరము-౫

పూర్ణఖాంబఖాబ్ధులువర్ణసప్త|వసుభుజేంద్రులజలవసువహ్నా వేత్ర|ముసరవ్రుల్లకభగజేఘముని ధరిలక|శిజలఖాంకాష్టహ్యో మేందుశి తకరులు॥ ప్ర-౯౦౦౦౦- ద్వి ౧౪౨౭౭౪-తృ ౧౨౭౨౩౭౪- చ౧౭౫౭౨౬ పం ౧౧౦౨౯౦౪౧

దీర్ఘచతురశ్రవర్గోత్తరము-౬

యుగజలాద్ర్యంకము లుకేర్ణలోకచంద్ర|శరశశాంకులువభూత త్త్వకగిరిగులును|ఖాగ్ని నందెభగసగముల్ కరశతాద్రి|రాగఖాంకములగు గోళరాశివరుస॥ ప్ర-౯౭౪౪ ద్వి ౧౫౧౩౬ తృ౭౨౫౦చ ౪౬౭౯౩౦ పం-౯౦౭౭౭౨

త్రిభుజాకారప్రశ్నోత్తరములు-౭

గిరిరసములు వేదశరములుగుణబాణ| ములగుమధ్య ధనము వేలమి నంత్య|ములుశశాంకశశ్వములుకరదికుల|చంద్రచాపములుముసరసగతి నగశితనీములగునీశరదనేత్రములుగ్రాణ్యబాణపర్వములును బ్రహ్మవార్ధి సప్తిచంద్రమితము సరవిగాంచునట్టి|గణ్యప్రశ్నలంను గణకవర్య ప్ర-మధ్యధనం-౬౭అంత్యధనం-౧౫౧ సర్వధనం-౨౨౧౧ ద్వి-మధ్యధనం-౫౪ అంత్యధనం-౧౦౭-సర్వధనం-౧౩౫౦ తృ-మధ్యధనం-౫౩-అంత్యధనం-౧౦౧-సర్వధనం-౧౭౪౯

సమాంగచ్ఛప్రశ్నోత్తరములు-౮

పూర్ణబాణములుభూమసుత వాఙ్భగతులుమధ్యములగుగ

ణక యంత్య । ధనములంగనిధులు వసథ శారకల్గును । జలనిధులును వరుస సమ పదముస ॥ సర్వధనములగు నసనుగచ్ఛ ఖభాగు । లంబ రాశి సర్వసంఖ్యానములును । నంద రాగతశ ఇమ్మందమతావగు సగ । గణకులౌన ంగగణితఘశతి ॥

ప్ర-మధ్యధనం-౨౦ అంత్యధనం ౯౬-సర్వధనం-౧-౨౦౦

ద్వి-మధ్యధనం-౧౮౧ అంత్యధనం-౨౬౮-సర్వధనం-౮౮-౨౦

తృ-మధ్యధనం-౮౮ $\frac{౧}{౨}$ అంత్యధనం-౯౮-సర్వధనం-౬౭౯

ముఖానయన ప్రశ్నోత్తరములు-౯

వరుస ముఖములు । గిరులు జలములును । ఖరవసువుల పగ । గ్రమ ముఖఫలములు ॥ ప్ర-ము ౭ ద్వి-ముర తృ-ము ౮

చయానయన ప్రశ్నోత్తరం-౧౦

వరుసగన ముఖములు । గిరికోను జలములు । సురిగతిమితముల్ । వరగుణములగు ॥ ప్ర-చ ౮ ద్వి-చర తృ-చ ం ।

గచ్ఛానయన ప్రశ్నోత్తరము-౧౧

వరుసగపదములు । గిరికోను సువులు । ఖరపతిమితియు । సరిజలకర ముల్ ॥ ప్ర-గచ్ఛ ౮ ద్వి-గ ౧౮ తృ-గచ్ఛ-౨౮

నియతానయనపూర్వగణకోత్తరం-౧౨-

నియతానయనచ్ఛలు । నియుతములగు ప్రథమమునందు నిధనందేందుల్ । క్షయమున రామాంగింబులు । ప్రయనందేందులును పూర్వ ధనోత్తరముల్- ప్ర-౧౯౯ ద్వి-౬౩ తృ-౧౯

హీనద్యుత్తరగచ్ఛోత్తర - ౧౩

సప్తమాంశయుక్తసంయుక్తములు । భుజములును శరాంశమూడు గూడు । ర ౧ లగుచు వెలయుగణకి హీనద్యు । ముల గచ్ఛ మితము రాజితము ॥ ప్ర-౩ $\frac{౨}{౭}$ ద్వి-౨ తృ-౨ $\frac{౩}{౯}$

సమధన కాలోత్తరములు-౧౪

సమధనగచ్ఛులుజానగు౯ ఘులుకా|సుమునసంఖ్యయుసారిదిశతంబుకా||
ప్ర-౧౫ ద్వి ౩౩ తృ ౧౦౦

న్యూనాధికగత్యుత్తరము -౧౫

తత్త్వములనుశశివులధరిసంఖ్యలవయాతు|త్రికముసప్తచంద్రత్రిలవయుక్త| తర్కములనునరయ్యోగరిముచుజనువారి|గచ్ఛదినమితంబు క్రమము గాగ|| ప్ర-౨౫ ద్వి ౩ $\frac{౭}{[illegible]}$ తృ-౬ $\frac{౩}{౧౭}$

హీనచయములు [illegible] ౧౬

వడనములు హీన [illegible] త్రి [illegible] స [illegible] గ|[illegible]నాలుగువహవ్యలుమూ డున [illegible]|[illegible] ధనముగానయ చేసి [illegible] [illegible]లుగ [illegible] ఘుయ లచేత|| ప్ర-౩ ద్వి-౪ తృ-౮ చ-౩ ప-౦ ష-౧

శేఢ్యు సమాహరణములు ౧౭

వారకలును [illegible] గాయ [illegible] |[illegible]గహా - సముశత ఘ్న| సంఖ్యలార్య ప్రశ్న సప్త త్రి [illegible] | [illegible] నేత్రము [illegible]నుచానక శలు|| రామ [illegible] భ [illegible] నముల [illegible] | [illegible] సంబులింద్రియము ను|జలశరంబులే [illegible] చగుణ [illegible] |[illegible] గుణములు [illegible] నున్నపు ల్ చంద్ర బాణతర్క నాగిరంబులుతర్క|నయనవ్యోమగతులునంగభగుణ| ములునా త్రి రామభుజములునంగాంకరవులు నాదిపని [illegible] మూట||

ప్ర-౩౭-౨౮-౧౬-సమానం-౨౭

ద్వి-౪౬౫౧-౪౦౨౬-౩౨౭౬-౨౩౭౬-౧౨౯౬-సమానం-౩౧౨౫

తృ ౭౦౯౯౩-౬౩౨౧౭|౫౪౧౮౫ ౪౩౫౬౧-౩౧౨౧౩-౧౬౮౦౭-సమానం-౪౬౬౫౬

పుష్పగుణనప్రశ్నోత్తరము-౧౮

ఆదిసంఖ్యయసమునష్టవస్వగ్నులు|గుణగజాళినందగుహది శలును|

సమసుమనోళినాదిచతుష్కములఖగుణాంగ। ములుశరాంకశాముపూర్ణా ధరలు

ప్ర-ఆది-౩౭౭సముధనం-౬౩౦ ద్వి-ఆది౨౩సముధనం-౬౩౦

తృ-అ౧౭౬౯-సముధనం-౧౦౩౯౫

అంత్యసమీకరణోత్తరం-౧౯

విశ్వసప్తగతులు వెలయుఫలంబులు। మొదటిప్రశ్న లోనముగుదరెంటి। చంద్రగజములేక జలము ప్రకృతిరుద్ర। రసములగును వరుస కత్న చయము॥ మూటగుణనందచంద్రులు మునినిధులును; తానములు తత్త్వములు విశ్వ ధరణిధరము। లరవ్యోబిహ్యప్రమూటలు వంత్యమునను। వసులు దంతంబులు జలాంగవగుసమించు॥

ప్ర-౧౩-౭-౪ సమానం౭-ద్వి౭౧-౪౧-౨౧-౧౧-౬సమానం౩౨

తృ౧౯౩-౯౭-౪౯-౨౫-౧౩-౭-సమానం౬౪

వసుజప్రశ్నోత్తరము-౨౦

హైన్యమితముతో౬తిశకవర్గముచంద్రులు। రెంటనఖశరాత్రుములైనగు మూట। శరశశాంకరామసమ్మితంబగునాడ। లనుచుపరసగాగలలన దెలిపె

ప్ర-౧౦౫ ద్వి-౨౫-౨౦ తృ౩౧౫

హారసంఖ్యోత్తరం-౨౧

అంగనందజలములక్షేత్రమునుగిరి। యూశులర్థబాణనిధిజలాగ్ని। శరములాదులందుకడలుచంద్రాగ్నులు। శరగజాబ్ధులర్థసర్పరుతులు॥

ప్ర-ఆది౪౯౬అంత్యం౩౧ ద్వి ఆ౧౧౭౭౫౫అం౪౭౫

తృఆ-౨౩౪౯౫౫అం౬౭౫

అంత్యనిశ్చయవిషయోత్తరం-౨౨

ఆదిరత్నచయములగు చంద్రవసువులు। శరభుజాంగబాణచంద్రులు జిన। చందములును కడన సర్పములిన దిశల్। చంద్రవసులునగును చంద్రవదన॥

ప్ర ఆ౭౧ అం౭ ద్వి ఆ౧౫౬-౨౫అం౧౦-౨౪ తృఆది ౧౦-౨౪అం౭౧

అంత్యైకశేషవినిమయోత్తరం-౨౩

చంద్రగుణనందనిధిభములే సవతులాగ్గ్రరాగిగొనిన నేకశేషమైయొక్క చోట। నేత్రత్రత్వేందుజలనిధి నీరమితము। సవతులేక్కురుగొనినట్టిచవులమితము॥ ప్ర-౨౬౯౯౩౧ ద్వి ౪౯౪౧-౨౫-౨

శ్రేఢీసకలాంతగప్రశ్నోత్తరం-౨౪

దశమభాగములనుదకఖఖాంగాభ్ర। భకరగిరిరసాబ్ధిబాహుబాణ స్వరరదాశ్వమునులసహితవహాకరతకర।రసములగునుసకళ ప్రథమప్రశ్న ౬౬-౨౦౭౬ ౨౭౫-౨౪౬౭-౨-౨౭౦-౦౦౬। ఖాభ్రఖాభ్రాభ్రఖఖరస గజజలంబులనుశశాంకాభ్రనిధివ్యోమనందఖాంకగజశశాంకోర్ధ్వవస్వభ్రబాండములగు। రెండవప్రశ్నకశయాహంపమితమూ॥ ౫౦౮-౧౮౯౯౯౦౦౧౫౦౧ పదియుమూడగుసున్నలబంధుసముఖతకరాతత్వంబులం ౪౮౬౦౦౦౦౦౦౦౦

మునధరణిపూర్ణ। రాజరవినందజలజినరాపఖశి। వృశయుగాంబరజలధిశతే దెలియుమాట॥౧౦౪౦ ౧౦ ౧౦౦౩ ౨౪౪౯౧-౨౧౯౦౧

౨౫౬-౨౬౦౦-౦౦-౦౦౦౦౦

ఛందోవృత్తప్రశ్నోత్తరం-౨౫

సమవృత్తసంఖ్యలుసర్పాసుంలుపన్నపులంగతకరంబులునందరామ। భాశేషురసములుబరగునర్థసమంబులంగతత్వాష్టలునభజినములు।రవఖాబ్ధులునుపూర్ణరసగిరిచంద్రాభ్రనిధిజలనంద క్షినిరములును। విషమవృత్తంబులువీతకాద్రిఖనందచంద్రాబ్ధివస్వంగచక్రసులభ్ర।గజభుజేషురసంబులుఖరవిలోకి।మునిగిరిగసేందుమితియనుపూర్ణధర।జలగజేష్వింద్రజలనందవక్షిజలధి।జలధిగిరిచందఖాబ్ధిభచంద్రులరయా

ప్ర-ఉష్ణిక్-సమం౧-౨౮ అర్థసమం-౧౦౬-౨౪౬౬ విషమం-౨౬౮౪౯౯౦౭-౨ ద్విప్రతిష్ఠ- సమం౬-౫-౨౪౦ విషమం౨౪౦ తృ-గాయత్రీసమం -౬౪అర్ధ౪౦౩-౨౫౧౬౭౭౩౧-౨౦చ-అష్టి ౬౫౫౩౬అర్ధ- ౪౨౯౪౯౦౧౭౬౧

౧౮౪౦౧౦౭౪౪౦౬౯౪౧౪౫౮౪౩౬౯

అత్యుక్తయను రెండవ ఛందస్సు
నందుత్పన్నంబులగు సమార్ధ
సమ విషమవృత్తంబు లెరుంగు
కొరకు తద్విషయము.
ప్రస్తారక్రమంబునసీ.

అత్యుక్తఛందంబునను నాదియం గెభ మింద్వ బ్రిచంద్రులు మెరయదక ॥ తత్పసంఖ్యయునయి దనరు సమంబులునర్ధ సమంబులందలనుర్వ తియు। శర గుణంబులు కరశరమితియు నునిధితకర్ణములు నాపూర్ణధరణిమితియు। ఖగవు లుగిరిలోకధరలబ్ధినిధులును గజధృతుల్ల కర్ణఖకరములు కర। నేత్ర బాహులు నందాగ్ని నేత్రములును। గాగపదియును రెండయ్యె ఖజినసంఖ్య। లిందునొదు వనిఖజినంబు లెనగు నవియె। విషమవృత్తంపుసంఖ్యలై వెలయుచుండు॥

సమవృత్తంబులు ౧-౮౬-౧౭౧-౨౫౬ మొ౫౧౪
అర్ధసమములు -౧౮-౩౫-౫౦-౭౮-౧౦౩-౧౨౦-౧౩౬-౧౫౪-౧౮౮ ౨౦౬-౨౨౭-౨౩౯ మొత్తం౧౫౧౨ మిగతసంఖ్యలు ౨౪౦ విషమవృత్తంబులు గా దెలియునది.

* శ్రీభాస్కరాచార్యులచే రచితంబయిఘనమహిమ ప్రాచార్యగణకవర్యు। *
* చే విస్తృతంబయి చెలగు లీలావతీవివరణమునందు మనవిస్తృతమగు। *
* శ్రేఢ్యాఖ్యవ్యవహృతిచే ప్రథితంబగు రెండవభాగంబు పుండరీ*
కనయనకృపాలాబ్ధినాంధ్ర కావ్యమొనర్చె కైరవిణీపుర
హరితాస్య॥ యాబ్ధిపూర్ణశశాంకుడై నట్టితడక
మల్లరంగరాయనికిని మాన్యకనకమాంబకును
పుత్రుడైనట్టిసుహిత వేంకటాద్యకృష్ణుం
డు గణకాళిచోద్యమంద॥



శ్రీ వేంకటార్యసద్గురుబ్రహ్మణే నమః

అథ క్షేత్రవ్యవహారస్తృతీయః ప్రారంభః

తత్ర ప్రథమం తదంగభూతం

భుజకోట్యోస్స్వరూపం దర్శయతి భాస్కరాచార్యః

ఇష్టాద్బాహోర్యస్స్యాత్తత్స్పర్ధిన్యాం దిశీతరో బాహుః
త్ర్యశ్రే చతురశ్రే వా సా కోటిః కీర్తితా

తజ్జ్ఞైః

క్షితిరూపంబొక్కడయ్యె నాకృతియుగళి౯ జెల్వొందు దక్షాళిచే।
సతతంబు౯ భుజమంచు కోటి యనుచు౯ జాలంగ బాహ్వాం
చుడా। వితతంబందును స్వేష్టమైనదిశకు౯ విస్పష్టము౯ జెం
దుచు౯। చతురశ్రంబున త్ర్యశ్రమందును దగ౯ సంకేతభే
దంబుల౯

ఇష్టాదితి॥ ఇష్టాద్బాహోస్త
త్స్పర్ధిన్యాం బాహుల
గ్నాయాం దిశియ ఇతరో
బాహుః సా తజ్జ్ఞైః గణిత



శాస్త్రాభిజ్ఞైః త్ర్యశ్రే త్రికోణే చ
తురశ్రే వా క్షేత్రే కోటిః కీర్తి
తా। త్రికోణే చతుఃకోణే వా క్షేత్రే
బాహుద్వయమధ్యే ఏకో భుజసం
జ్ఞః అన్యః కోటిసంజ్ఞః కల్ప్య ఇతి


మునుప్రాలయగు త్రికోణక్షే
త్రంబునందైనను నాల్గుమూ
లలగు చతురశ్రక్షేత్రంబు
నందైనను ఇష్టమగు
నొకరేఖకు భుజమనియు దానికం
టియుండు నితరరేఖకు కోటియని
యు గణితశాస్త్రకారకు సంకే
తంబుంచవలయు ననుట. ఇందు
భుజము బాహువు కోటి యనునవి
మూడును స్వభావంబున నేకంబ
య్యె. గణితశాస్త్రకారకు భేదముగా
దెలియవలయు.

తతస్త్ర్యశ్రే కర్ణకోటిభుజానయనం
వృత్తేనాహ

తత్కృత్యోర్యోగపదం కర్ణో దోఃకర్ణవర్గయోర్వివరా
త్ ।మూలంకోటిః కోటిశ్రుతికృత్యోరంతరాత్పదం బాహుః

శ్రుతియనఁగా కోటిభుజాళివర్గయుతికిఁ బొందు మూలంబు దా। శ్రు
తివర్గంబది కోటివర్గవియుతిఁ జోభిల్లు నమ్మూలముఁ। శ్రుతివర్గంబున బా
హువర్గ మెడలఁ బొందు నమ్మూలముఁ। ఇట్లు జేర్పొందును కోటియుం
భుజముల్ జింతింప త్ర్యశ్రంబులఁ

తత్కృత్యోరితి-భుజకోటివర్గయోర్యోగస్య పదం కర్ణో భవతి -కోటిజ్ఞానమాహ - దోః కర్ణ



భుజవర్గంబును కోటివర్గంబునుం గూడి యాఁదు వర్గమూలము గొనిన కర్ణంబగు, దీనికి శ్రుతి యని యుప్రతినామంబు గల్లదు

వర్గయోః భుజకర్ణకృత్యోః-యో ద్వివరం అంతరం తస్మాదానీతం మూలం కోటిర్భవతి
కర్ణకోటిజ్ఞానే భుజజ్ఞానమాహ కోటిరితి-కోటిశ్రుతివర్గయో రంతరాత్ పదం మూలం బాహుర్భవతి

కర్ణవర్గము నందు కోటివర్గము ద్రొచి శేషమున కు మూలము గొన భుజంబగు-దీనికి బాహువని ప్రతినామము

కర్ణవర్గంబున భుజవర్గము దీశి శేషము మూలించిన కోటియగు

అథవర్గయోగవర్గశ్లేషప్రకారాంత
రేణాహ

రాశ్యోరంతరవర్గేణ ద్విఘ్నే ఘాతే యుతే తయోః ।వర్గ
యోగో భవేదేవం తయోర్యోగాంతరాహతిః ।,వర్గాంత
రం భవేదేవం జ్ఞేయం సర్వత్ర ధీమతా.

రాశిపరస్పరఘ్నాసుదిరవ్యా మునః ద్విగుణించియందుతో। రాశియం
గాంతరంపుకృతిరంజిలగూర్చిన వర్గయోగమా। రాశియుగంబుగూడిదము
రంధ్రమునహతమైనచోటనా। రాశియుగంబునగలుగు రాజితవర్గవి
యోగమైదగుః

రాశ్యోరితి-కోటిభుజరాశ్యోఃఘూ
తెపరస్పరగుణనేద్విఘ్నేసతితయోరేవరాశ్యోరంతరస్యయోవ
గస్తేనయుతేసతి - వర్గయోగో
భవేత్ ।కోటిభుజవర్గయోర్యో
గోభవేదిత్యర్థః

ఎవమేతయోః దోః కర్ణయో
యోగస్యాన్తరేణదోఃకర్ణయో
ర్విపరేణ యాహతిః దోః కర్ణ
యోగస్యగుణనంతద్వర్గాంతరం
దోఃకర్ణవర్గవివరంభవేత్

తస్మాలంకోటిరిత్యాదిపూర్వ
వత్ ।ధీమతావిదుషాఏవంసర్వత్ర
క్షేత్రగణితేజ్ఞేయః

రెండు రాసులు నొకటొకటితో
హెచ్చి యారాశిద్విగుణించి దాని
తో రాశిద్వయాంతరవర్గముగూ
ర్చినవర్గయోగంబగు

రాశిద్వయంబులగూర్చిన యా
రాసుల అంతరము చేతగుణింపవ
ర్గాంతరంబగు

ఆయారాసులమూలములుపూర్వ
సూత్రక్రమంబున-కర్ణము-భుజ
ము-కోటియను విషయంబులక్షే
త్రవ్యవహారము నందలతట దెలి
యందగు

ఉదాహరణం-

కోటిశ్చతుష్టయంయత్రదోస్త్ర్యం తత్ర కా శ్రుతిః॥కోటిందోః

కర్ణత్రకోటిశ్రుతిభ్యాంచభుజంవద॥

ఎచటకోటినాలుగింపైనబాహువు । మూడునచటకర్ణమెయ్యదెంత।కోటి
కర్ణములనుకోమరొప్ప భుజమును। బాహుశ్రుతులకోటిభావమలుకు

కోటిరితి-యత్ర త్ర్య ౧ శ్రే క్షే
త్రేచతుష్టయంకోటిః త్ర
యంభుజఃతత్ర శ్రుతిః కాం
కిఃకర్ణః ఎవందోఃకర్ణాభ్యాం
భుజకర్ణాభ్యాం కోటి వద. కో
టికర్ణాభ్యాం భుజంచవద



ఈ యుదాహరణమునందే
త్య్రశ్రక్షేత్రమునందు - కో
టి ౪ను భుజము ౩-గల్గినచ్చో
టకర్ణ మెంతయ నియు - న
ట్లు -కోటికర్ణముల చే భుజంబును
శ్రుతి - బాహువుల చే కోటియును
బ్రత్యేకముగ బ్రశ్న త్రయము

ప్రథమసూత్రక్రమన్యాసః-
కర్ణజ్ఞానాయ న్యాసః -
కోటిభుజౌ ౩-౪ తత్కృతీ-౧౬-౯
తయోర్యోగః-౨౫ అస్య మూలం ౫కర్ణః

న్యాసము-
ప్రథమసూత్ర ప్రకారము,
కర్ణానయనం.

భుజం౪ వర్గం౧౬ } యోగం ౨౫
కోటిః౩ వర్గం ౯ } మూలం కర్ణ ౫

కోటిజ్ఞానాయ న్యాసః-
దోఃకర్ణౌ ౩ - ౫ అస్య వ
ర్గౌ -౯-౨౫ ఏతద్వివరం
౧౬ అస్య మూలం ౪కోటిః-



కోట్యానయనం-
భుజం-౪ కర్ణం-౫
వర్గం-౧౬ వర్గం-౨౫
వర్గములకు
అంతరం౯ మూలం౩ కోటి-

భుజజ్ఞానాయ న్యాసః -
కోటిశ్రుతీ ౪-౫ తత్కృ
తీ౧౬-౨౫-తదంతరం-౯
తత్పదం -౩ భుజం-



భుజానయనం-
కోటిః౩ కర్ణం౫
వర్గం౯ వర్గం౨౫
అంతరం౧౬ మూలం౪ భుజం

ద్వితీయసూత్రప్రకారేణ
న్యాసః రాశ్యోః ౩-౪ ఘాతః౧
౨ ద్విఘ్నః-౨౪ రాశ్యోః ౩-౪
అంతరం౧ అస్య వర్గః౧ తేన



రెండవసూత్రప్రకారము
న్యాసః-
కర్ణానయనం-కోట్యానయనం
కోటిః -౩ కర్ణః - ౫

౨౪ యుతః ౨౫ అయం వర్గయోగః అస్య మూలం ౫ కర్ణః

దోః కోట్యోః ౩-౫ యోగః ౮ అనయోః దోః కర్ణయోః రేహాంతరేణ ౨ ఆహతిః ౧౬ ఏతద్దోః కర్ణవర్గవివరం తస్య మూలం కోటిః ౪

కోటి శ్రుతీ ౪-౫ యోగః ౯ అంతరేణ ౧ నా గుణితః ౯ ఏతత్ కోటి కర్ణవర్గాంతరం అస్య మూలం ౩ భుజః.

ఏవమన్యత్రాపి క్షేత్రే బోధ్యం.

భుజం ౪ భుజం ౪

గుణితగాని ౧౨ ౮

ద్విగుణం. అంతరం ౧

౨౪ గుణిత రాశి ౮

౨౫

అంతరవర్గం ౧ వర్గాంతరం.

వర్గయోగం ౨౫ మూలం కోటి

మూలం కర్ణః ౫ ౩

భుజానయనం

కర్ణం ౫

కోటి ౩

౮

అంతరం ౨

గుణిత రాశి ౧౬ వర్గాంతరం

మూలభుజం

౪

౧ ప్రశ్నములు.

కోటి పదారు భుజంబు ముజరములు నైనచో కర్ణం బెంతయైదు కోటి రవిసంఖ్య భుజమై నరమణి కర్ణం బెంతరత్నముల్ కోటియురవులు భుజము నైన శ్రోత్రం బెంత మరి పదున్కోటియు మార్గణేందులు భుజంబైన శ్రవణ మెంతయారవి కోటిమితహష్టి బాహువుగ లుగ శ్రోత్రం బెంత కమలనయన। మరియా భుజకర్ణముల చేత మహితకోటి। శ్రవణకోటుల చే భుజసమితి వేరు। వేరుగా దెల్పుతత్త్రం శంబువిధము తెరిగి। తేనివర్గవియోగాళి దెల్పుయుతి

యథా- ప్ర-కోటి-౬ భుజం౮ ద్విక్కో ౫ భు ౧౨ త్రికో ౯ భు ౧౨ చకో ౮ భు ౧౫ పంకో ౧౨ భు ౧౬

కరణీకర్ణానయనే నికటమూలానయనం

పార్థవృత్తం

రాశేరమూలదస్యాథో ఆసన్నక్రియయా పదం । వర్గేణ
మహతేష్టేన హతా చ్ఛిద్రాంశయోర్వధాత్ । పదంగుణ
పదక్షుణ్ణచ్ఛిద్ ఖ్యక్తం నికటం భవేత్

వర్గయుతి మూలదము గాక వగలు చోట । నంశ చేగుణితంబగు హారరాశి
స్వేష్టకృతి హతపదమున నిష్టమూల । హతహారగ విభక్తమున నబ్బు నతినికటము-

రాశేరితి ॥ అథో అనంతరం అమూలదస్య కరణీ । తస్య రాశేః ఆసన్న క్రియా యాపదం మూల మాహనీయం - యస్య మూలస్య అవయవ సమాప్తిర్న స్యాత్ తస్మాదంతర వర్గశ్చ కరణీగతమిత్యుచ్యతే - వర్గే తచ్ఛేదాంశయోర్వధాత్ అన్యోన్యస్య గుణనాత్ మహతా ఇష్టేన వర్గేణ హతాత్ గుణితాత్ - యత్పదం మూలం తత్ గుణపద క్షుణ్ణచ్ఛిద్భక్తం గుణస్య గుణకస్య మహతో వర్గస్య - యత్పదం తేన క్షుణ్ణో హతో యశ్ఛిత్ తేన భక్తం సత్ నికటం ఆసన్నం భవేత్

భుజకోటి వర్గయుతికి మూలము రానియెడ నావర్గంబును - నందు గ్రహింపబడు నికట మూలంబును కరణీయనంబరగు - నట్టియెడ - నావర్గరూపరాశిని దాని హారకము చే గుణించియా మొత్తము నొక గొప్ప రాశియొక్క వర్గము చే గుణించి మూలము దీశి దాన్ని తన యిష్ట మూలము చేత హారమును గుణించిన రాశిచే భజింప ఆసన్న మూలము లభించుననుట

ఈ విధి భిన్నవిధియందు దహరింపబడినను - నిచట నత్యంతోపయోగంబగుటవలనను - అచార్యులిచ్చట నావిధి నుదహరించుటవలన నిందు వ్రాయబడియె

ఉదాహరణము-

స్యాంఘ్రిత్రయమితో బాహుర్యత్ర కోటిశ్చ తావతీ । తత్ర కర్ణప్రమాణం కిం గణక బ్రూహి మే ద్రుతం ॥

ఎచటపాదయుక్తమిరవగుగుణములు । కోటిభుజమునటులగొడురుమిగులు।
వచటగణకమెంత నాతినీ వెరిగిన । నతి ద్రుతంబు నొడువునాణెముపాః

పాంఘ్రిత్రయోతి-సాంఘ్రి
త్రయమితో బాహుః- స
పాదత్రయ ప్రమాణో భు
జః కోటిరపి తాదృశః స

$\frac{౧౩}{౪}$ $\frac{౧౩}{౪}$

ఈయుదాహరణమునందె
ఱ్యొడలకెె భుజంబును-నం
తియ కోటి యుంగలిగియుం
డునద్యో డలకర్ణంబెంత

పాదత్రయ మితా తత్ర కర్ణప్ర
మాణం కిం హే గణక ద్రుతం మె
బ్రూహి-న్యాసః యథా

భుజః $\frac{౧౩}{౪}$ కోటిః $\frac{౧౩}{౪}$ భుజకోట్యోః
కృతీ
$\frac{౧౬౯}{౧౬}$ - $\frac{౧౬౯}{౧౬}$ తయోర్యోగః
$\frac{౩౩౮}{౧౬}$ అయుంకర్ణవర్గః కర్ణోగ
తో మూలాభావాత్ అస్యా సన్న
మూలార్థం ము పాయ మాహాయ
థా కర్ణవర్గ ఛేదాంశౌ $\frac{౩౩౮}{౧౬}$
ద్వాభ్యామపవర్తితౌ $\frac{౧౬౯}{౮}$ ఇ
యంకరణీ రనయో శ్ఛేదాంశ యో
ర్ఘాతః ౧౩౫౨ అముం తేష్టేనకేన
స్య వర్గేణ ౧౦౦౦౦ హతః
౧౩౫౨౦౦౦౦ ఏతస్యాసన్నపదం
౩౬౭౭ గుణస్య ౧౦౦౦౦ పదం
౧౦౦ తేనఛేదః ఛేదఘ్నః ౮౦౦
అనేనభక్తం ౩౬౭౭ ఆసన్నమూ
లం కర్ణః ౪౪౪౭ ఏవమన్య త్రాపి

యుండునని ప్రశ్నము

సవర్ణిత భుజం సవర్ణిత కోటి
$\frac{౧౩}{౪}$ వర్గం $\frac{౧౬౯}{౧౬}$ $\frac{౧౩}{౪}$ వర్గ $\frac{౧౬౯}{౧౬}$

ఈ రెండు సంకలనము జేయునెడను
భయత్ర ఛేదంబులు సమానంబుల
గుటసంకలనరాశి $\frac{౩౩౮}{౧౬}$ అప౨
రాశి $\frac{౧౬౯}{౮}$ ఇం కలియ శ్ఛేదము
లపరస్పరముగుణించినరాశి

$\frac{౧౬౯}{౮}$ ౧౦౦ ఇష్ట వర్గం

౧౩౫౨ ౧౦౦౦౦
పరస్పరగుణితరాశి
౧౩౫౨౦౦౦౦
నికటమూలం

ఇష్టగుణితం ౩౬౭౭
హారకం హారభక్తలబ్ధం
౧౦౦ ఇష్టం ౮ $\frac{౪౭౭}{}$ కర్ణం
$\frac{౮ హారకం}{౮౦౦}$ ౮౦౦

ఉ ప్రశ్నలు.

భుజమైదుకోటినాల్గును। భుజమిరువదికోటిపదియును భుజములపదియును కా
భుజగములుకోటియైననను। గజయాన వృత్తంబుదెల్పు కర్ణమితంబుల్ ॥ పా
ర్థ గిరులుకోటి సత్ర్యంశయుగములుభుజము నైనకర్ణముపిదబలుకు। త్ర్యం
శయుక్తయంబుదగుభుజము స్త్రాంశ - యోజ్ఞ ఖంబుకోటియొప్ప నెంత॥

ప్ర-భు౫ కో౪ ద్వి భు ౨౦ కో ౧౫ తృ భు ౧౦ కో ౨౪ చ కోటి ౭ $\frac{1}{2}$ భు ౭ $\frac{1}{3}$ పం కో ౩ $\frac{1}{3}$
భు ౨౦ $\frac{3}{5}$

జాత్య త్ర్యశ్ర స్వరూపము

త్ర్యశ్రము జాత్యమనంగా। వి శ్రుతమగుకోటిభుజలు విశదరూ
జుగతిఁ। మి శ్రేతరమై యొప్పిన। సు శ్రవణము గలుగ మిగత
సూత్రి భుజమిలఁ.

తత్ కులు అనగా వడ్లవారు వారు పనిమిత్తము నుంచునట్టి మూలమట్టపలకయు
ను నాయుధమునకు సరియగునుభయ రేఖలు గలిగియున గాదీనికి యింగిలీషున
రైటుఆంగిల్ అనుచున్నారు.

అట్టి రేఖాద్వయము లు గలిగి కర్ణము గలయది జాత్య త్ర్యశ్రమనియు మిగత
త్రి భుజంబనియు విచారించవలెను

కోటి | భుజం

కోటి

భుజం

ఇట్టి జాత్య త్ర్యశ్రమునందొక భుజమువలన నేనియు। కోటివల
న నేనియు-కర్ణమువలన నేనియు-కరణిగతములు గానియితరసం
ఖ్యలసాధించు విధులుసూత్ర క్రమంబున దెలుపంబడియెను,
ఇష్ట భుజాత్కోటికర్ణానయనే సూత్రం వృత్తద్వయం
ఇష్టో భుజోస్మాద్ద్విగుణేష్ట నిఘ్నా దిష్టస్యకృత్యైకవియుక్తయా

ఘ్నం। కోటిః స్యాత్ కర్ణః స్వేష్టగుణాభుజో నాకర్ణో భవేత్ క్షేత్ర మిదంతుజాత్యం

ప్రకారాంతరం

ఇష్టోభుజస్తత్కృతిరిష్టభక్తా ద్విష్ఠాపి తేష్టోనయుతార్థితా వా। తౌకోటికర్ణావితికోటితో వా బాహుశ్రుతీవాకరణీగతేస్తః॥

భుజకు గుణిష్టంబుబోల్చుద్వితీయేష్ట ద్విగుణహతంబయి చెల్లమగను। నపలేష్ట కృతిరూపములవడ్రో చియా శేషహారకమున జెలగిభక్త। మొనరింప కోటి యగాముసుకొన నాకోటి స్వేష్టఘ్న మగుచును జెలగిభుజము। చేరి యోగము జెందిశ్రవణమై యుండునువిధిజాత్య క్షేత్ర మై యింపు మీరు। ఇష్టముభుజము తత్కృతియిష్టభక్త। ఫలముద్విష్ఠాపితంబయిబరగు నిష్ట। సంక్రమంబున కోటియు జనును శ్రుతియు। కరణిగానుండ నీవిధుల్గాను పించు

ప్రథమప్రకారమాహ

ఇష్టేతి-ఇష్టోజ్ఞాతో యోభుజః సద్విగుణః స్వేష్టనిఘ్నాత్ ద్విగుణం యదిష్టం ద్వైకదికం తేన హతాత్ అస్మాద్భుజాత్ ఏకవియుక్తయా ఇష్టస్య కృత్యా వర్గేణ భక్తా యా చా లబ్ధం సా కోటిః సా చ పృథక్ స్వేష్టనాకోటిః స్వేష్టగుణా ఇష్టగుణితా భుజోనా బాహుహీనా సతీ కర్ణో భవేత్-ఇదంభుజాఖ్యం త్ర్యశ్రం యత్రాకరణీగత త్వకర్ణాః తత్ త్ర్యశ్రం భుజాఖ్యం

ప్రథమప్రకారము-

ప్రశ్నమునందుద్ధరింపబడిన భుజసంఖ్య ప్రథమేష్టము-స్వేచ్ఛ నుంచు సంకము-ద్వితీయేష్టము-ఇందు ప్రథమభుజంబును-దాని ద్వితీయేష్టముచే గుణించియా రాశిని ద్వితీయేష్ట వర్గంబున నొకటివ్యవకలించిన రాశిచే భజింప కోటియును. ఆకోటిని ద్వితీయేష్టముచే గుణించిభుజమువ్యవకలిత కర్ణంబునను గు

ద్వితీయవిధిమాహ

ఇష్టో భుజస్తత్కృతిరితి. ఇష్టో జాతో భుజః తత్కృతిః తస్య భుజస్య కృతిః ఇష్టభక్తా. ద్విస్థాపితా స్థానద్వయగతా ఇష్టోనయుతా ఇష్టేనద్వయోరాది నాపకృష్టా అన్యత్రయుతా తాత తో అర్ధితా వా విధేయా. తౌ కోటికర్ణౌ భవేతాం

ఇత్యుక్తప్రకారేణ కోటితో వాపి అకరణీగతే బాహుశ్రుతీ భుజకర్ణౌ స్తః

రెండవవిధి

త్ర్యశ్రఘటితంబగు భుజసంఖ్యావర్గం బిస్వకీయేష్టంబుచే భాగింపలభించు లబ్ధంబునందు స్వేష్టము క్రమంబున సంక్రమణవిధిజేయ కోటికర్ణంబులగు

ఇందుభుజకోటులను రెండును సంకేతసూత్రభిన్నంబులగుట కోటివలన నేనియు భుజమువలన నేనియు భుజకర్ణంబులు కోటికర్ణంబులు లభించుననుట

ఉదాహరణం.

భుజే ద్వాదశకే యౌ యౌ కోటికర్ణావనేకధా । ప్రకా
రాభ్యాం వద క్షిప్రం తౌ తావకరణీగతౌ ॥

భుజమువంద్రెండుగలిగినపుడమియందు|కోటికర్ణంబులిష్టంబుకొలదిగాక
కరణిగాకుండనోడువుమీ:గణక రెండు|విధవిభేదమ్ములనుదిప్పు వేరువేర ॥

భుజే ఇతి- ద్వాదశకే భుజే యౌ యౌ కోటికర్ణౌ భవేతాం అకరణీగతౌ తౌ కోటికర్ణౌ ప్రకారాభ్యాం ఉక్తప్రకారద్వయేన క్షిప్రం వద.

ఈయుదాహరణంబునం దెయ్యడల ౧౨ భుజంబగునప్పుడు కరణీగతంబులుగాకుండ కోటికర్ణంబుల పూర్వోక్తవిధిద్వయంబులవలనను సాధించుమనుట.

ప్రథమవిధినా న్యాసః ఇష్టో భుజః ౧౨ ఇష్టేన ౨ ద్విగుణేన ౪ గుణితః ౪౮ అస్మాత్ ఇష్టస్య కృత్యా ౪ ఏకవియుక్తయా



భుజం ౧౨.

ప్రథమవిధిన్యాసము

౩ అష్టౌ ౧౬ ఇయం కోటిః. కోటిః ౧౬ ఇష్టేన ౨ గుణితా ౩౨ భుజేన ౧౨ హీనా ౨౦ అయం కర్ణః

అథ త్రికేణేష్టేన వా భుజః ౧౨ ఇష్టేన ౩ ద్విగుణేన ౬ ఘ్న ౭౨ అస్మాత్ ఇష్టస్య ౩ కృత్యా ౯ ఏకవియుక్తయా ౮ ఆప్తం ౯ ఇయం కోటిః కోటిః ౯ ఇష్ట ౩ గుణా ౨౭ భుజేన ౧౨ ఊనా ౧౫ కర్ణః

అథ వా పంచకేనేష్టేన భుజం ౧౨ ఇష్టం ౫ ద్విగుణేన ౧౦ హతం ౧౨౦ ఇష్టస్య ౫ కృత్యా ౨౫ ఏకవియుక్తయా ౨౪ ఆప్తం ౫ కోటిః కోటిః ౫ ఇష్టేన ౫ గుణితా ౨౫ భుజేన ౧౨ హీనా ౧౩ కర్ణః ఏవమనేకేష్టవశాదప్తి.

ఇష్టం ౨
ద్విగుణం
ఇష్టవర్గం ౪
౪ ౧౨
౧) ౪౮
౩ లబ్ధం
౧౬ కోటిః
౨ ఇష్టం
౩౨
౧౨ భుజం
౨౦ కర్ణం
ఇష్టం ౫
ద్విగుణం ౧౦
ఇష్టం ౧౨
వర్గం ౧౨౦
౨౫
౧
౨౪ లబ్ధం ౫ కోటిః
౫ కోటి
౫ ఇష్టం
౨౫
౧౨ భుజం
౧౩ కర్ణం

ఋజువు.

భుజం	కోటి
౧౨	౧౬
వర్గం	వర్గం
౧౪౪	౨౫౬

యుతిః ౪౦౦ మూలం ౨౦

భుజం	కోటి
౧౨	౫
వర్గం	వర్గం
౧౪౪	౨౫

యుతిః ౧౬౯ మూలం ౧౩ కర్ణ

ద్వితీయప్రకారేణన్యాసః భుజః ౧౨ తత్కృతిః ౧౪౪ ఇష్టేన ౨ భక్తా ౭౨ ఇష్టేనఊనా ౭౦ యుతా ౭౪ అర్ధితా ౩౫ - ౩౭ ఇహకోటికర్ణౌ

అథవా భుజః ౧౨ తత్కృతిః ౧౪౪ ఇష్టేన ౪ భక్తా ౩౬ ఇష్టేన ౪ ఊనా ౩౨ యుతా ౪౦ అర్ధితా ౧౬ ౨౦ జాతౌ కోటికర్ణౌ

అథవా భుజః ౧౨ తత్కృతిః ౧౪౪ ఇష్టేన ౬ భక్తా ౨౪ ఇష్టేన ౬ ఊనా ౧౮ యుతా ౩౦ అర్ధితా ౯ ౧౫ జాతౌ కోటికర్ణౌ

కోటితో వా బాహుసాధనం.

ఇష్టాకోటిః ౧౬ తత్కృతిః ౨౫౬ ఇష్టేన ౮ భక్తా ౩౨ ద్విస్థాపితా ౩౨ ౩౨ - ఇష్టేన ౮ ఊనా ౨౪ యుతా ౪౦ అర్ధితౌ ౧౨ - ౨౦ భుజకర్ణౌ.

కోటిః ౩౫ తత్కృతిః ౧౨౨౫ ఇష్టేన ౨౫ భక్తా ౪౯ ద్విస్థాపితా ౪౯ - ౪౯ ఇష్టేన ౨౫ ఊనా ౨౪ యుతా ౭౪ అర్ధితా ౧౨ - ౩౭ జాతౌ భుజకర్ణౌ.

ద్వితీయః విధిః భుజం ౧౨ వర్గం.

౧౮)౧౪౪ ౧౬)౧౪౪ ౮)౧౪౪

భక్తలబ్ధం భక్తలబ్ధం భక్తలబ్ధం

౮ ౯ ౧౮

౧౮ ౧౮ ౯ ౯

౮ ౮ ౧౬ ౧౬ ౮ ౮

౧౮ ౧౮

౧౦ ౨౬ ౨౫ ౭ ౧౦ ౨౬

అర్ధం.

౫ ౧౩ ౧౨౧ ౩౧ ౫ ౧౩

౨ ౨

కోటికర్ణం కో క కో క

ఈ యాత్రంబున కోటివలనభుజకర్ణసాధనంబు తెలుపబడియె.

కోటి ౧౬ వర్గం కోటి ౩౫ వర్గం
౨౫)౨౫౬ ౨౫)౧౨౨౫

భక్తఫలం భక్తఫలం

౩౨ ౩౨ ౪౯ ౪౯
౮ ౮ ౨౫ ౨౫

౨౪ ౪౦ ౨౪ ౭౪

అర్ధం అర్ధం

౧౨ ౨౦ ౧౨ ౩౭

భుజం కర్ణం భు క

కర్ణాత్కోటిభుజానయనే సూత్రం.

వృత్తద్వయం.

ఇష్టేననిఘ్నాద్ద్విగుణాచ్చకర్ణాదిష్టస్యకృత్యైకయుజా

యద్వాష్టం।కోటిభక్తవేత్యాప్తఫలగిష్టనిఘ్నస్తత్కర్ణయో
రంతరమత్ర బాహుః।ఇష్టవర్గేణ సైకేనద్విఘ్నః కర్ణోఽథ
వాహృతః।ఫలోనం శ్రవణం కోటిః ఫలమిష్టగుణం భుజః॥

శ్రుతిని స్వేష్టంబున హతమొనరించి యాద్విగుణంబు రూపయుక్తేష్టకృతిని।భజియింపకోటియగు బాగొప్పనక్కోటి హాతము స్వేష్టంబునను హరజేసి।యందు కర్ణము ద్రోయనగును భుజంబుగానిది యొకవిధిగా గనెనయు మరియు।ద్విగుణితకర్ణంబు విహరించి స్వేష్టాంకవర్గయుగ్రూపంబున లనవచ్చు।ఫలము చే శ్రుతిహీనమై బరగుకోటి।ఫలము స్వేష్టగుణంబయి బరగు భుజము।గాగనపరంబునిట్టులగడగియుండు।కరణిగా కుండ త్ర్యశ్రమై గణిత కాందూ॥

ఇష్టేనేతి॥ద్విగుణాత్ కర్ణాత్ ఇష్ట
గుణితాత్ ఏకయుజా ఇష్టస్య కృ
త్యా యద్వాష్టం సా కోటి భవే
త్।సైవ కోటిః ప్రథక్ స్థాపితా ఇష్ట
గుణితా కార్యా తత్కర్ణయోః త
స్యాః ఇష్టగుణితస్య కోటేః కర్ణస్య
చ యదంతరం సోఽత్ర బాహుః.
ప్రకారాంతరమాహ- ఇష్టవర్గే
ణేతి-అథ వా శబ్దః పూర్వోక్తాత్ప్ర
కారాంతరద్యోతనాయ-కర్ణో
ద్విగుణః సైకేనేష్టవర్గేణ భక్తః
భాగ్యః తత్ర యాల్లబ్ధం తత్ఫలం తేన
ఊనం శ్రవణం కర్ణః-కోటిః భవ
తి-ఫలమేవ ఇష్టగుణం సత్ బాహు
ర్భవతి.

ప్రశ్నోక్తంబగు కర్ణమును తన
యిష్టాంకముచే గుణించి దాని రెట్టిం
చిన భాజ్యంబగు-మీష్టాంక వర్గ
మునందొకటి గూర్చిన హారకంబగు
నా-హృత భాజ్య ఫలము భుజంబగు
నా భుజం బిష్టముచే గుణించి యందు
కర్ణము ద్రోయ కోటియగునగు.

రెండవవిధి-కర్ణము రెట్టించిన
భాజ్యంబగు-నిష్టాంక వర్గమునం
దొకటి గూర్చిన హారంబగు-హారభ
క్తభాజ్యఫలము కర్ణంబునం ద్రో
య శేషము కోటియగు-నా ఫలము ని
ష్టాంకమున గుణింప భుజంబు నల
భించు ననుట.

ఉదాహరణం:

పంచాశీతిమితే కర్ణే యాయావకరణీగతౌ। స్యాతాంకోటిభుజౌ తౌ తౌ
వదకోవిదసత్వరం

కర్ణమెనబదియైదైనకరణీగాక। యుండునట్లుగభుజకోటు
లెవ్వర జెప్పుము.

జాత్యత్రశ్రవిధంబునచతురుడవేని। విధియుగంబులవేర్వేర
విదితముగను

పంచాశీతిరితి- కర్ణే పంచాశీతిమితే అకరణీగతౌ యౌ యాకోటిభుజౌ స్యాతాం తౌ తౌ కోటిభుజౌ కోవిదసత్వరమాను వద.

౮౫

ఈ యుదాహరణంబున ౮౫ కర్ణముండు నేకకరణీగతంబులెండుకుండ విధిద్వయంబులవలనసులభించుకోటి భుజంబుల దెలుపుమనుట.

ప్రథమవిధానేన న్యాసః- యథా కర్ణః ౮౫ ద్విగుణః ౧౭౦ ఇష్టేన ౨ హతః ౩౪౦ అస్మాత్ ఇష్టస్య ౨ కృత్యా రూపకయుజా ౫ ఆప్తం ౬౮ ఇయం కోటిః। సా ౬౮ ఇష్టేన ౨ గుణితా ౧౩౬ ఏతస్యాః కర్ణస్య చ ౮౫ అంతరం ౫౧ అయం బాహుః అథవా ఇష్టం ౪ కర్ణః ౮౫ ద్విగుణః ౧౭౦ ఇష్టేన హతః ౬౮౦ అస్మాత్ ఇష్టస్య ౪ కృత్యా ౧౬ ఏకయుజా ౧౭ ఆప్తం ౪౦ కోటిః ఇయం- ఇష్టేన ౪ హతా ౧౬౦ ఏతస్య చ కర్ణస్య ౮౫ అంతరం ౭౫ బాహుః

ఇష్టం-౮

౧౭౦
౬౫(౧౩౬౦(

ఫలము ౨౦ $\frac{౧౨}{౧౩}$

కోటి

కోటి $\frac{౨౭౨}{౧౩}$ గుణరాశి $\frac{౮}{౧}$

$\frac{౨౧౭౬}{౧౩}$ త్రో-కర్ణము $\frac{౮౫}{౧}$ సమ

$\frac{౨౧౭౬}{౧౩}$ $\frac{౧౧౦౫}{౧౩}$ శేషే $\frac{౧౦౭౧}{౧౩}$

ద్వితీయప్రకారేణన్యాసోయథా
సవికలకర్ణః ౮౫ ద్విఘ్నః ౧౭౦
ఇష్టం ౨ వర్గేణ ౪ సైకేన ౫ భక్తం ఫ
లం ౩౪ అనేన కర్ణః ౮౫ ద్విఘ్నః ఊ
నః ౫౧ కోటిః ఫలం ౩౪ ఇష్టేన ౨ గుణి
తం ౬౮ జాతో భుజః
అథవా ఇష్టం ౪ కర్ణః ౮౫ ద్విఘ్నః
౧౭౦ ఇష్టవర్గేణ ౧౬ సైకేన ౧౭
హృతః ఫలం ౧౦ అనేనఊనః కర్ణః
౮౫ కోటిః ౭౫ ఫలం ౧౦ ఇష్టేన ౪ గు
ణితం ౪౦ జాతో భుజః

రెండవవిధి కర్ణః ౮౫ ద్విఘ్నః ౧౭౦

ఇష్టం ౨	ఇష్టం ౪
వర్గం	వర్గం
౪	౧౬
౧	౧
౫)౧౭౦(౩౪	౧౭)౧౭౦(౧౦

౮౫	౩౪	౮౫	౧౦
౩౪	౨	౧౦	౪
౫౧	౬౮ కో	౭౫	౪౦
భు		భు	కో

అత్ర త్ర్యశ్రే భుజకోట్యోః
స్వరూపనిరూపణమాహ-భా
గద్యం

అత్ర దోఃకోట్యోర్నామభేద ఏవ నతుస్వరూపభేదః

ఇచట కోటియు భుజమును అనిలుచునభేద। లేవనుట రేఖయుగ్మ
ము లెసగు కొరకు। నామభేదంబయునియె నాచార్యవరుడు। గ
ద్యమునననిదెలియుదుగణకవరులు

నన్వత్ర కోటిభుజౌ పూర్వ
లక్షణాద్వైపరీత్యే నాగ
తౌ అతఆహ- అత్రేతి- దోః
కోట్యోస్స్వరూపభేదో
నాస్తి నామభేద ఏవ। కదాచి



ఇందు భుజంబనినను - కోటి
యనినను - పేరు భేదంబు
లుగా నిరూపభేదంబు లేకుం
డుటంజేసి- ఇష్టవశంబున
కోటని బాహు వసియును.

ద్భుజఃకోటిరుచ్యతే - కోటిరపిభు జాశబ్దేనోచ్యతే - ఇష్టాభ్యాం బాహుకోట్యాస్తత్ప్రశ్నేన్యాంది శీతరో బాహురితిఉక్తత్వాదితి భావః

భుజంబునుకోటియనియును బలుక వచ్చుననుట - ఇందుచేతగణితము నకు హానిగలుగదని విచారించవలయు

అథకోటిభుజకర్ణజ్ఞానార్థం

సూత్రం వృత్తేనాహ

ఇష్టయోరాహతిర్ద్విఘ్నీ కోటివర్గాంతరంభుజః। కృతి

యోగస్తయోరేవకర్ణశ్చాకరణీగతః-

ఇష్టయుగ్మఘాతద్విగుణమెనయుకోటిగాగనా।యిష్ట వర్గవి వరమదియెయగుభుజముకర్ణమా।యిష్టయుగ్మవర్గయో గమింపుగులుకునిట్లుగా। ఇష్టభేదయుగ్మములను నెసగుజా త్యత్ర్యశ్రముల్

ఇష్టయోరితి - ఇష్టయోఃస్వకల్పిత యోఃయోరాశ్యోరాహతిఃపర స్పరగుణనంద్విఘ్నీద్విగుణాసతీకో టిస్యాద్వర్గాంతరంఇష్టయోరేవవ ర్గాంతరంవర్గవివరంభుజఃస్యా త్ -తయోరిష్టయోరేవ కృతియో గఃఅకరణీగతఃకర్ణోభవతి-

తనయిష్టములుగాకల్పితంబులగు నంకద్వయంబులనొండొంటిగుణిం చిదానిరెట్టించినకోటి యు-నయ్యి ష్టాంకద్వయవర్గాంతరముభుజం బును-నయ్యిష్టాంకద్వయవర్గయు తికర్ణంబుననగుచుండుననుట

ఉదాహరణం-

యైర్యైస్త్ర్యశ్రంభవేజ్జాత్యం కోటిదోశ్శ్రవణైస్సఖె
త్రీన్వదాశుతానేతాక్షేత్రం బ్రూహివిచక్షణ

ఎచటభుజకోటికర్ణంబులేరుపడక।వెలయునచ్చటవేగ్వైనవిశదభంగి కరణిగతుండత్ర్యశ్రముల్గణకజెపుమ।త్ర్యశ్రవిధియందునీబుద్ధిదళముకొన్నిన

ద్వైరితి- ద్వైరాశ్యైః కోటిదో
ర్భ్యాం కర్ణః కోటిభుజకర్ణైర్జా
త్యత్ర్యశ్రం భవేత్
హే విచక్షణ సఖే అవిదితా
యేతాః కోటిభుజకర్ణాః
క్షిప్రం బ్రూహి



ఈయుదాహరణమునందు ఎట్టియంకకల్పనంబుల చేత కోటిభుజకర్ణంబులు కరణీగతంబులుగాక నుత్పన్నంబులగు నట్టియంకంబులు ఐలుకు మనుట

అత్రేష్టం ౧- ౨ అనయోరాహతిః ద్విగుణా ౪ ఇయం కోటిః ఇష్టం ౧- ౨ వర్గః ౧-౪ తదంతరం ౩ భుజః ఇష్ట ౧-౨ కృత్యోః ౧ - ౪ యోగః ౫ కర్ణః ౫

అథవా ఇష్టౌ ౨ - ౩ అనయోరాహతిః ద్విఘ్నీ ౧౨ కోటిః ఇష్టయోః ౨- ౩ వర్గౌ ౪ - ౯ తదంతరం భుజః ౫ ఇష్టయోర్వర్గౌ ౪-౯ యోగః ౧౩ కర్ణః ఏవమిష్టవశాదానంత్యం

ఇష్టం -౨ ౪

కోటి	భుజం	క
౨	౪	౪
౪/౫	౧౬/౧౩	౧౬/౨౦

ఇష్టం ౯-౧౦

కోటి	భుజం	కర్ణం
౯	౧౦౦	౧౦౦
౧౦/౯౦	౬౪/౩౬	౬౪/౧౨౪

౨/౧౬౦

అథకోటికర్ణయుతౌ భుజే చ జ్ఞాతే
కోటికర్ణయోః పృథక్కరణార్థం.

సూత్రం వృత్తార్ధం.

వంశాగ్రమూలాంతరభూమివర్గో వంశోద్ధృతస్తేన పృథగ్యుతోనౌ
వంశౌ తదర్ధే భవతః క్రమేణ వంశస్య ఖండే
శ్రుతికోటిరూపే ॥

వంశమూలాగ్రవివరవర్గమది భజింపగా । వంశమున నగు ఫలముల తోడ
కలయు సంక్రమింపగా వంశమది యొకోటిశ్రుతులు వస్న్నె మీరు నీపద్ధతిగా
వంశమిచట క్షోటి శ్రుతుల వరలు యోగరాశిగాను ॥

వంశాగ్రేతి- వంశాగ్రమూలాంతరభూమివర్గః వంశస్య యే అగ్రమూలే తయోరన్తరభూమిః మధ్యభూమిమానం తద్వర్గః వంశోద్ధృతః వంశప్రమాణేన భక్తః కార్యః తేన లబ్ధఫలేన పృథక్స్థితౌ వంశౌ యుతోనౌ విధేయౌ ఏకత్ర యుతౌ అన్యత్ర హీనః తదర్ధే ఫలయుతహీనవంశార్ధే క్రమేణ శ్రుతికోటిరూపే వంశస్య ఖండే భవతః

వంశమూలాగ్రాంతరభూమి వర్గము ను - వంశరాశిచే భాగించి యాఫలమునందు వంశము సంక్రమంబుజేయ కోటి కర్ణవిభాగంబులగు.

విచ్ఛేటవంశప్రమాణము కోటికర్ణయుతియు - అంతరభూమిభుజంబనియు దెలియవలయు

ఉదాహరణం

యది సమభువి వేణుర్ద్విత్రిపాణిప్రమాణో గణక పవనవేగాదేకదేశే స భగ్నః।
భువి నృపమితహస్తేష్వంగ లగ్నం తదగ్రం
కథయ కతిషు మూలాదేష భగ్నః కరేషు॥

సమభువినుండు వేణువదిజానగు ముప్పదిరెండు హస్తముల్। గమకము మీరగా బెరిగి గాడుపు వేగముచేత భగ్నమై। తనువదియారు హస్తములజానగు నగ్రము లగ్నమైనచో। పిగులనుతీరగ దెలుపు వేణువ దెంతట భగ్నమయ్యెనో॥

యదీతి- హే గణక సమభువి శతార్ధోద్విత్రిపాణిప్రమాణో ద్వాత్రింశద్ధస్తో వేణుః యది వాయువేగవశాత్ ఏకదేశే భగ్నః భంగానంతరం తదగ్రం వంశమూలాత్ నృపమితేషు హస్తేషు షోడశహస్తేషు



ఈయుదాహరణంబున ౩౨ అడుగుల పొడుగుగల వెదురు గాలిచే విరిగి సమభూమిని ౧౬ అడుగుల దూరంబున భూమిని ముట్టుకొనిన నా వెదురెన్నియడుగుల పొడుగున విరిగెనని ప్రశ్నము

భువి లగ్నంతహీనాఅంగతిసంబోధ
నా-హీనగణకపమవంశఃమూలాత్క
తిషుకరేషుభగ్నంతత్క థయ
న్యాపః-
వంశాగ్రమూలాంతరభూమిః
౧౬తద్వర్గః౨౫౬ఏవంశేన౩౨భ
క్తః లబ్ధేనవంశో ౩౨ - ౩౨ యుతో
నారం౨౪తదర్ధం౨౦-౧౨-శ్రు
తికోటిః-

క్షాజ్యం
అంతరభూమి
౧౬
వర్గం
౨౫౬
హారం)౩౨)౨౫౬(౮ఫలం

వెదురు	వెదురు
౩౨	౩౨
౮	౮
౪౦	౨౪
అర్ధం-	అర్ధం
౨౦ కో	౧౨

౩ ప్రశ్నలు.

రమణీశశాంకనూరుల। సుమారూన్న తవంశమొకటిపుడిశరువలిచేసము
శినయాన్నతివేబ్బల్లమరకరాంతరమునందునగ్రముదగులన॥వంశమొకటిగా
లివడిచేతభగ్న మైరసశరాంఘ్రియాంతరముపుడమిని।అగ్రమంటినట్టియవ్వ
నందపదోన్న।తము ధివిరుగుచోటుతరుణిదెలుపు॥ ఖభుజములయాన్నత మై
సఖిబెరిగినవెదురువిరిగిసముభూమినిసమ్ము ఖముగ ఖాష్టిమితమాన। లిఖిత
మయినదానిచోటువేగబలుకుమా ప్ర-భుజం౩౨కోటిః ౠయుతి౧౨౧
ద్వి-భుజం౫౬కోటిః ఋయుతి-౯౮ తృ-భుజం౧౬౦కోటిః ఋయుతి౨౦౦

అథబాహుః ఋయోరైద్య ష్టైకోటౌచజ్ఞా
తాయాంబాహుకఋయోః పృథక్కరణాయ
సూత్రంవృత్తనాహ

స్తంభస్యవర్గోహిబిలాంతరేణభక్తంఫలంవ్యాళబిలాంత
రాళాత్।శోధ్యంతదర్ధప్రమితైఃకరైస్స్యాద్బిలాగ్రతో
వ్యాళకలాపియోరగః॥

అహిబిలాంతరభూమిచేనపురకంబ।వర్గముభజించుఫలముదివల్లి కా
హియంతరమ్మునశోధింపనమరుశేష।సగముదెలియుమాయూరాహిగలయా
నిక॥

స్తంభస్యేతి - స్తంభస్య వర్గః బి
హివిగాంతరేణ - అహిబిలయోర్మ
ధ్యభూమి ప్రమాణాంతరేణ భక్త
కార్యః తత్ర లబ్ధం యత్ఫలం తత్
వ్యాళబిలాంతరాళాత్ సవర్ణబి
లమధ్య భూమిభాగమానాత్ శో
ధ్యం శోధితే యచ్ఛిష్టం తదర్ధప్ర
మితైర్హస్తైః బిలాగ్రతస్సర్ప
యోస్సమాగమో భవతి -


కంబము యొక్క వర్గమును
అంతరభూప్రమాణముచే భాగింప
లభించుఫలము అంతరభూమిని వ్యవ
కలనము జేసి యర్ధంవ సర్ప మ
యూర సంయోగభూమి యగు -
ఈ క్రిపూర్వ సూత్రముచేత
యు సాధింపంబడు - భుజకోటులకు
భేదము లేకుండుట -

ఉదాహరణం

అస్తి స్తంభతలే బిలం తదుపరి క్రీడాశిఖండీ స్థితః స్తంభే హస్తన
వోచ్ఛ్రితే త్రిగుణిత స్తంభ ప్రమాణాంతరే । దృష్ట్వాహిం బిల
మాప్రజంతమపతత్ తిర్యక్సతేస్యోపరి క్షిప్రం బ్రూహి తయో
ర్బిలాత్కతికరైస్సామ్యేన గత్యోర్యుతిః

తలమున బిలముచేత గ్ద యున్నో ప్పరు హస్తనవోచ్ఛ్రితంబైన కంబ
మునుం గూర్చున్నట్టి మహితమయూరంబు దత్త్రిగుణంబున దనరున
ట్టి యాయామమున నుండి యెలుసు పిరంబుకై యరుదెంచు మండె
డున హిని గాంచి । తత్తుల్యగతిచేత దానుతిర్యగతిబర తెంచి బట్టిన బా
ల జెపుమా । కలుగునకు నెంతదూరంబు గాంచునట్టి । యెడస మాగమ
మయ్యెనయ్యుగపురకు । ను వేగదెలియంగబడునట్లు విశదభంగి । మున
మునను దద్విధానంబు మధిత మేని -

అస్తీతి స్తంభతలే బిలమస్తి
తదుపరి స్తంభోపరిభాగేన
నవహస్తోచ్ఛ్రితే స్తంభే క్రీ
డామయూరః స్థితః సమ



ఈ యుదాహరణంబున
తొమ్మిది మూర స్తా డ
వుగల స్తంభమునందుం
డెడు పెంపుడు నెమలి

యదాకరః త్రిగుణితస్తంభప్రమా
ణాంతరేసప్తవింశతిహస్తప్రమా
ణభూమిభాగేబిలం ప్రత్యాగచ్ఛం
తంసర్పందృష్ట్వా తిర్యక్ తస్యోపరి
రుపర్యపతత్ ।కతిహస్తైర్గత్యో
స్సామ్యే నతయోర్హస్తైర్యయోర
వహార్యుతిః।యోగః క్షిప్రంతద్బ్రూ
హి. న్యాసః యథా.

స్తంభస్య ౯ వర్గః ౮౧ అ హిబి
లాంతరేణ ౨౭ భక్త ఫలం ౩ అ హి
బిలాంతరాత్ ౨౭ శోధితం ౨౪ శే
షంతదర్ధం హస్తైః ౧౨ బిలాత్సర్ప
యోర్యోగః అయం ౧౨ భుజః
శేషం ౧౫ కర్ణః.

ఏతత్సూత్రేణాపిసిధ్యతీ
తిస్పష్టం.

యగాస్తంభముక్రింద నుండు కలుగుసిని
కిగువ చేసుమూగ, గూరంబుననుండి
యగుడెంచుసర్పమును సమాన గతి
చేవంకరగా గ్రసించె నేనియా నెమ
లియాపాము నెంతదూరమునబట్టెన
నిప్రశ్నము

స్తంభము
౯
వర్గము
అంతరం ౨౭] ౮౧
భక్తఫలము
౩
అంతరం
౨౭
౨౪
అర్ధము
౧౨ కోటి

౪ ప్రశ్నలు.

రసగుణపదోచ్ఛ్రయస్తంభ రాజితమగు। నెమలిజినగుణపదయున నెగ
డుపాము।కంబమూలబిలమ్మునకయుగు దెర।సమగతినిసెంతటనుబట్టెచాన జె
ప్పుమా॥ ఖజలహస్తోచ్ఛ్రియంబగుకంబముననునిలుచు నెమలినిజస్తంభనిలయ
మునకు।ఖాష్టకూరయూతాహినిగడగినుల్య।గమనమున నెంగటగ్రసించెగణ
కజెప్పుమ।శంగిరిహస్తోన్నతమగు।వగయూపస్థహివైరివచ్చెడుపాము౯।
శరమూరులగనిసమగతి।గురిగా నెంతటనుబట్టికోకులిచెప్పుమా। ప్రభుజం
౩౬ కోటికర్ణయుతి౩౨ అరద్వి భుజం కోటికర్ణయుతి ౧౫ం త్ర్య భుజం
౩౪ కోటికర్ణయుతి౧౨

అథకోటికర్ణాంతరజ్ఞానే భుజేచదృ
ష్టేకోటికర్ణయోరానయనంవృత్తద్వయేనాహ

భుజాద్వర్గితాత్కోటికర్ణాంతరాప్తం ద్విధాకోటికర్ణాం
తరేణోనయుక్తం । తదర్ధేక్రమాత్కోటికర్ణౌ భవేతా
మిదంధీమతావేద్యసర్వత్ర యోజ్యం ॥ సఖేపద్మతన్మజ్జనస్థాన
మధ్యం భుజఃకోటికర్ణాంతరం పద్మదృశ్యం । నలఃకోటిరేత
న్మితంస్యాద్యదంభోవదాశుపమానయపానీయమానం ॥

కోటికర్ణాంతరంబునగొనుగుమీగులు । భుజకృతిభజించిఫలమునబోసగ
కోటికర్ణవివరంబుసంక్రమగణితిజేయ । కర్ణకోటులుగాబుధుల్గనుడువీని
కమలమున్నట్టిచోటనుకమలమున్న । యందు నెడమునంతరంబగునుభుజ
ము । అంతరముపద్మదృశ్యంబునలము కోటి । యదిచెజలమనిబల్కు ము
మది నెరింగి

భుజా ద్వితీ - వర్గీకృతాద్భుజాత్	భుజమువర్గించి కోటి కర్ణాంత
కోటికర్ణాంతరేణభక్తాత్ యదా	రముచేభజింపలబ్ధంబగుఫలము కో
ప్తాంతత్ ద్విధాస్థాప్యకోటికర్ణాం	టికర్ణాంతరముచేసంక్రమింపకో
తరేణ ఊనం యుతంచకార్యం - త	టికర్ణంబులగు
యోరర్ధేక్రమాత్కోటికర్ణౌ	కమలమునిలిచియుండునెడమును - కో
భవేతాం । ధీమతాఇదమేవవేద్య	టమునిగినయెడమునుగలయంతరము
సర్వత్రయోజ్యం	భుజంబును - నీటిపైకనుబడుపద్మ
తత్రైవ భుజాదివిభాగమాహ । స	మింకము కోటికర్ణాంతరంబును
ఖేఇ - పద్మస్యపద్మమజ్జనస్థానస్యచ	గాఫునజలమితంబునాళప్రమాణము
యన్మధ్యంసభుజః పద్మదృశ్యం - పద్మ	
స్యదృశ్యోభాగః కోటికర్ణాంతరం	
నలోజలమధ్యగతః పద్మనాళః కోటిః	


యతో జలమేతన్మితం కోటితుల్యం స్యాత్ హిసక్షేపపంసమానీయప కీకృత్యపానీయమానంవద॥

బగుటనీ భేదంబులు దెలిశి యుత్తర మొసంగుమనుట

ఉదాహరణం

చక్రక్రౌంచాకులితసలిలే క్వాపి దృష్టం గటాకే తోయాదూ
ర్ధ్వం కమలకలికాగ్రం వితస్తిప్రమాణం। మందం మందం చలి
తమనిలేనాహతం హస్తయుగ్మే తస్మిన్మగ్నం గణక కథయ క్షిప్ర
మంభః ప్రమాణం

జలములలో విహారములు సల్పెడు క్రౌంచ చక్రవాకంబులు గల కొలని యందు తటాకము నకొక తామరమొగ్గ కనబడుచున్నది। జలముపైని జానెడెత్తుగ నుండు చలనమైయుండి గాలి మెల్లగా। జలమును హస్తయుగ్మమున జానగమున్న దెంత లోతగును



ఈ యుదాహరణంబున గుంటయందు తామరపుష్పము నీటిపైన జానెడుంగుళ ములుగనబడి - యది గాలిచే త్రాలంబడి మునుపటిస్థలంబునకు రెండు మూరలదూరమున నీట మునిగెనేని యాగుంటయందు నీరెంతమితముం డు ననిప్రశ్నము

చక్రక్రౌ క్వా
పి తటాకే కమ
లకలికాగ్రం
తోయాదూ
ర్ధ్వం వితస్తిప్ర
మాణం దృష్టం
కింభూతే తటాకే చక్రక్రౌంచా
కులితసలిలే [illegible]
స్మిన్ తస్మిన్ వాయునాహతం
మందం మందం చలితం హస్తయుగ్మం
[illegible]
మగ్నం హే గణక శీఘ్రం జలప్ర
మాణం వద· న్యాసః

న్యాసము

భుజం ౧ వగ్రం ౪ భాగించుకోటికి

$\overline{\text{౧}}$ $\overline{\text{౧}}$

రేణ ౧ భక్తః ఖేదంలవం చ పరివర్త్య

విధినా ౨/౧ ౭/౧ త్తం లాద్వి ధా స్థితం

[illegible] కోటిక ర్ణాంత రేణానేన ౧/౨

ఊనయుతం తదర్ధం సమా స్తే కో

౧౬/౨ ౧ఊనః ౧౫/౨ యుతః ౧౭/౨ [illegible]

౧౫/౪ ౧౭/౪ జాతౌ కోటి కర్ణౌ కోటి

రేవ జలమానం నలః కోటి [illegible]

త్యాతి.

కర్ణాంతరము [illegible]

[illegible] యున ము కో

[illegible]

ఫల [illegible] ౧ సపు

౧౬/౨ ౧/౨ అంతర [illegible] ౧౫/౨ [illegible] ౧౭/౪

కోటి జలమానము కర్ణ నయన

ము కోరకు సమా స్తే నము [illegible] లన

కోటి కర్ణాంతరం ౧ [illegible] ౧౬/౨ ౧/౨

యు [illegible] ౧౭/౪ [illegible]

౫ ప్రశ్నలు

కోలనం [illegible] జలము [illegible] జలము

న [illegible] జలము

లము [illegible]

ముల [illegible] జల [illegible]

గము [illegible]

ము [illegible]

ప్ర కోటికర్ణాంతర [illegible] భుజ

[illegible] సీతే

కోటి [illegible]

[illegible] లో [illegible] రోంతర [illegible]

గుణితాయాః తాలోచ్ఛ్రితేస్తాలసరోంతరఘ్నాద్యదుడ్డీయమా
నంఖలులభ్య తేతత్

ద్విగుణితతాళయుక్తమగునిద్య కటాకనగాంతరంబు చేదగుభజియిం
పదాళహాతతజ్జలజాకరమధ్య భూమియం|దగుఫలరాశియై నెగయునక్ర పి
మీదికిజెంగలించిదా| నెగరినమాస్తమానముదియిట్టులనంతటగానగాదగుః ||

ద్వనిఘ్నైః॥యత్సరోంతరంపరసో
పాప్య స్తాలస్య చమధ్య భూమా
నంతద్ద్విగునిఘ్న తాలోచ్ఛ్రితిసం
యుతం ద్విగుణంయ స్తాలోచ్ఛ
మానంతెనసహితంతాగ్యంతాలస
రోంతరఘ్నాద్యః తాలమాపీగధ్య
భూమానగుణితాయాఃతాలోచ్ఛ్రి
తేస్తాలోచ్ఛ్రతాయా తేనద్విఘ్న
తాలోచ్ఛ్రితియుగతాలసరోంత
రేణవిభాజితాయాఃయల్లబ్ధం తేత
త్ ఉడ్డీయమానంఖలుకపేస్తాలా
దూర్ధ్వంగతమానమిత్యర్థః.

వృక్ష ప్రమాణము చేవృక్షమూల
జలాకరాంతరభూమానముగుణిం
చియాభాజ్యము-ద్విగుణితవృ
క్షమానమునందు జలాంతరాళము
గలిపినమొత్తము చేభజింపకోతి
యెగరినమితము. కోతియుకొల
ముతో చేరియుండుకోటిఖండము


ఉదాహరణం.

